## ఆర్మీ జవాన్‌పై దాడి చేసిన వ్యక్తి అరెస్ట్

**కొండపాక, జూన్ 6, ప్రభాతవార్త :** అర్మీ ఉద్యోగిపై భౌతిక దాడిచేసి బెదిరించిన వ్యక్తిని అరెస్ట్ చేసి శుక్రవారం జుడిషియల్ రిమాండ్‌కు పంపినట్లు త్రి టౌన్ సిఐ విద్యాసాగర్ తెలిపారు. అయన తెలిపిన వివరాలు. మర్పడ్గ గ్రామానికి చెందిన అర్మీ ఉద్యోగి నేతి శ్రీకాంత్ మే నెల 27 సాయంత్రం అతని మిత్రుడు బోడపట్ల బాబుతో కలసి మర్పడ్గలోని భాను కిరాణం షాపువద్ద థమ్స్‌ప్ తాగుతుండగా అదే సమయంలో అక్కడికి వచ్చిన పిండి శ్రీశైలం అర్మీ జవాన్‌ను అసభ్య పదజాలంతో తిడుతూ అర్మీ ఉద్యోగాన్ని సైతం కించపరుస్తు అతని గల్ల పట్టుకొని భౌతికంగా దాడి చేసి కొట్టినడని తెలిపారు. ఇట్టి విషయంలో కేసు నమోదు చేయగా నిందితుడు అప్పటి నుండి తప్పించుకొని తిరుగుతున్నాడని తెలిపారు. నిందితుడు శ్రీశైలంపై గతంలో కూడా కొట్టిన, భౌతికదాడి చేసి బెదిరించిన కేసులు సిద్దిపేట వన్ టౌన్, త్రి టౌన్‌లల్లో కేసులున్నాయని తెలిపారు. గతంలో అయనపై పోలీసుల విధులకు అటంకం కలిగించి కేసులు కూడా ఉన్నాయన్నారు. త్రి టౌన్ పోలీసులు అతన్ని పట్టుకొని అరెస్ట్ చేసి మెజిస్ట్రేట్ అదేశాల మేరకు జిల్లా జైలుకు పంపినట్లు వివరించారు. గ్రామాల్లో, పట్టణాల్లో ఎవరైనా చట్టాన్ని చేతిలోకి తీసుకొని ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తే చట్ట ప్రకారం కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు.



# మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
# వార్త

## ఆటోను ఢీకొన్న కారు..ఇద్దరు దుర్మరణం

**సదాశివపేట, జూన్ 6, ప్రభాతవార్త:** రాంగ్ రూట్‌లో వెళ్లడమే కాకుండా అతివేగంగా అజాగ్రత్తగా లారీని తోలుతూ ఆటోను ఢీకొన్న సంఘటనలో ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన పోలీసు ఠాణా పరిధిలోని సదాశివపే-వికారాబాద్ రోడ్డులో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం...కొండాపూర్ మండలం సైదాపూర్ తండాకు చెందిన అభిషేక్(13), సాయికిరణ్ (22)లు మామిడి పండ్లను తీసుకుని ఆటోలో సదాశివపేట నుంచి కంబాలపల్లి వెళుతుండగా మోమీన్‌పేట్ నుంచి సదాశివపేట వస్తున్న లారీ అతివేగంగా వచ్చి ఆటోను ఢీకొందన్నారు. ఆటోలో ప్రయాణిస్తున్న బాలుడు అభిషేక్, యువకుడు సాయికిరణ్‌లు అక్కడికక్కడే మృతి చెందారన్నారు. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు, మృతదేహాలకు సదాశివపేట ప్రభుత్వ ఆసుపత్రిలో పోసుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించామన్నారు. ఇద్దరు మృతి చెందడంతో సైదాపూర్ తండాలో విషాద చాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నేత శివరాజ్ పాటిల్ మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు.



రేషన్ షాప్ లో వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ క్రాంతి వల్లూరు

## పేదలకు సన్న బియ్యం వరం

### జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

**సంగారెడ్డి మున్సిపాలిటీ జూన్ 6, ప్రభాతవార్త :** పేదలకు సన్న బియ్యం వరం అని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. శుక్రవారం సంగారెడ్డి పట్టణంలోని శాంతినగర్ షాపు 28ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తుకాన్ని, బియాన్ని, రికార్డులను, స్టాకును, కొత్తగా రేషన్‌కార్డు వచ్చిన వారి లిస్టును పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సన్నబియ్యం పేదలకు వరం అన్నారు. జూన్ 30 వరకు బియ్యం పంపిణీ చేస్తామన్నారు. వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. వేలిముద్రలో సాంకేతిక సమస్యలు వస్తె సాంకేతిక నిపుణులు బృందం పరిష్కరిస్తుందని చెప్పారు. 3 నెలల కోసం రేషన్ ఇస్తునందున ప్రజలకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ మాధురి, సివిల్ సప్లై మేనేజర్ అంబదాస్ రాజేశ్వర్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## దైవ నామస్మరణతో మానవ జన్మకు మోక్షం

### -ప్రమాణ స్వీకారోత్సవంలో చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి



ఆలయ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవంలో నిర్మల జగ్గారెడ్డి

**సదాశివపేట, జూన్ 6, ప్రభాతవార్త:** ప్రతి వ్యక్తి నిత్యం కొంత సమయాన్ని దైవారాధనకు కేటాయించాలని, దైవ నామస్మరణతో మానవ జన్మకు మోక్షం లభిస్తుందని టిజి ఐఐసి చైర్మన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని లోపలికోట హనుమాన్ మందిరం నూతన కమిటీ అధ్యక్షులుగా నాగారం శ్రీనివాస, కమిటి సభ్యులచే ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిదిగా హాజరైన నిర్మలజగ్గారెడ్డి ఆలయంలో అర్చకులు వేదమంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తామన్నారు. కమిటి నూతన అధ్యక్షులు నాగారం శ్రీనివాస్ మాట్లాడుతూ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, భక్తుల సహకారంతో ఆలయ అభివృద్ధికి తన వంతు సేవలు అందిస్తామన్నారు. ఎండోమెంట్ అధికారి రంగారావు, శివరుద్రప్పల సమక్షంలో ఆలయ కమిటి అధ్యక్షులు, కమిటి బాధ్యులు పోల నిర్మల మనోహర్, గాజుల అశోక్, జయరాం, మనోహర్, బాలరాజు, పోల సంగమేశ్వర్‌లు ప్రమాణ స్వీకారం చేశారు.

**అర్హులైన లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్లు...**

**కొండపూర్, జూన్ 6(ప్రభాతవార్త):** అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యం అని టిజిఐఐసి చైర్మన్ నిర్మలా రెడ్డి అన్నారు. శుక్రవారం మండలపరిధిలోని అనంతసాగర్‌లో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ఎంపికైన 35 మంది లబ్దిదారులకు ప్రొసీడింగ్స్ అందజేసి ఇంటి నిర్మాణం పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లను యుద్ద ప్రాతిపదికన పూర్తిచేసి గృహ ప్రవేశం చేసుకునేలా లబ్దిదారులు నిర్మాణాలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ వై.ప్రభు, డిసి చైర్మన్ గడీల రాంరెడ్డి, హౌసింగ్ ఎండి తిరుపతిరావు, డిఈ మాధవరెడ్డి, ఎంపిడిఓ రత్నవాని, హౌసింగ్ ఎఈ సౌజన్య, కాంగ్రెస్ నాయకులు నర్సింహారెడ్డి, అమీనోద్దీన్, అనిల్ కుమార్, జైపాల్, పురుషోత్తం, రాజు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ రైతులకు అందని రైతు భరోసా

### -మంత్రి దృష్టికి ఎమ్మెల్సీ అంజిరెడ్డి



వ్యవసాయ శాఖ మంత్రికి వినతి పత్రం అందచేస్తున్న ఎమ్మెల్సీ అంజిరెడ్డి

**రామచంద్రాపురం, జూన్ 6, ప్రభాతవార్త:** పటాన్‌చెరు నియోజకవర్గలోని గుమ్మడిదల మండలానికి తప్ప మిగతా 4 మండలాల్లోని (పటాన్ చెరు, రామచంద్రాపురం,అమీన్‌పూర్, జిన్నారం) 48 గ్రామాల రైతులకు 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రైతు భరోసా విడుదల కాలేదని పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ గుమ్మడిదల మండలానికి చెందిన 6432 మంది రైతులకు రూ. 6 వేల రూపాయల చొప్పున 3.78 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమఅయినట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలోని మిగతా 4 మండలా ల్లోని 22103 మంది రైతులకు 15.11 కోట్ల మేర రైతు భరోసా రావాల్సి ఉందన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతున్నా రైతులకు రైతు భరోసా అందకపోవడంతో రైతులు పంటల సాగుకు ప్రయివేటు అప్పులు తీసుకోవాల్సిన దుస్థితి వస్తుందన్నారు.

**త్వరలో రైతులదరికి రైతు భరోసా : మంత్రి తుమ్మల**

రైతులకు రైతుభరోసా అందని విషయం ఎమ్మెల్సీ ద్వార తెలుసుకున్న మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు స్పందిస్తూ త్వరలోనే విడుదల చేస్తామని హామి చేసినట్లు ఎమ్మెల్సీ అంజిరెడ్డి పేర్కొన్నారు. నిధుల విడుదలకు హామి చేసిన మంత్రికి ఎమ్మెల్సీ కృతజ్ఞతలు తెలిపారు.

**ఆలయ ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే**

**పాపన్నపేట, జూన్ 6,ప్రభాతవార్త:** మండల పరిధి పాతలింగాయిపల్లి గ్రామంలో నిర్వహించిన వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ శిఖరప్రతిష్ఠ ఉత్సవాల్లో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు శుక్రవారం పాల్గొన్నారు. ఆలయంలో పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.నిర్వాహకులు ఆయనను ఘనంగా సత్కరించారు.నాయకులు ప్రశాంత్ రెడ్డి, శ్రీకాంత్, నరేందర్ గౌడ్, శ్రీనివాస్, నారాయణ, తదితరులున్నారు.

# రైతు మహోత్సవ సభ అట్టర్‌ఫ్లాప్

### రైతులు లేక సభ వెలవెల
### సభ మధ్యలో వెళ్లిపోయిన రైతులు



రైతులు లేక ఖాళీగా దర్శనమిచ్చిన కుర్చీల దృశ్యం

**హుస్నాబాద్ రూరల్, జూన్ 6, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం హుస్నాబాద్ పట్టణంలోని వ్యవసాయమార్కెట్‌యార్డులో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుతో ఏర్పాటు చేసిన రైతు మహోత్సవ సభ అట్టర్‌ఫ్లాప్ అయిందా అంటే అవుననే చెప్పాల్సిన పరిస్థితి నెలకొంది. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమ నిర్వహణ విషయంలో సంబంధిత శాఖ అధికారులు సభ గురించి ప్రజలకు, రైతులకు అవగాహన కల్పించకపోవడం వల్లే రైతులు పెద్ద సంఖ్యలో హాజరుకాలేకపోయారనే విమర్శ వినిపిస్తోంది. నిర్వహించిన సభ విషయం పక్కనపెడితే మార్కెట్ యార్డులోనే ఏర్పాటు చేసిన 150కి పైగా స్టాల్స్ వద్ద రైతులు, కాంగ్రెస్ నాయకులు పెద్దఎత్తున కనిపించిపప్పటికి మంత్రుల ప్రసంగం వద్ద ఏర్పాటు చేసిన దాదాపు వెయ్యి కుర్చీలు నిండకపోవడం అందరిని ఆశ్చర్యానికి గురిచేసింది. అయితే రాష్ట్రానికి సంబంధించిన ఇద్దరు మంత్రులు ఒకే సభ వద్దకు వస్తున్నారని తెలుసుకున్న కొంత మంది కార్యకర్తలు వారికి సంబంధించిన వ్యక్తిగత పనులపై వచ్చి ఉంటారని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఏర్పాటు చేసిన సభలో కొంత మంది ప్రజాప్రతినిధులు, మరి కొంత మంది రైతులు చేస్తున్న పంటసాగుపై వస్తున్న లాభాల గురించి మాట్లాడుతుంటే ఏ ఒక్కరు వినకుండా వారికి ఇష్టం వచ్చినట్లు వ్యవహరించడంతో పాటు సగం మంది బయటకు వెళ్లిపోవడంతో రైతులు లేక సభ ప్రాంగణం సగం వరకూ ఖాళీ కుర్చీలతో దర్శనమిచ్చాయి. అయితే ఇది గమనించిన మంత్రి పొన్నం ప్రభాకర్ రైతులు బయటకు వెళ్లవద్దని, పెద్దలు మాట్లాడుతుండగా ఎవరూ మాట్లాడకుండా వినాలని రెండు మూడుసార్లు చెప్పినా ఎవరూ పట్టించుకోకపోవడంతో మంత్రి ఏంచేయలేని నిస్సహాయస్థితిలో ఉండిపోయారు.అయితే ఈ సభ మధ్యలోనే ఖాళీగా దర్శనమిచ్చిన కుర్చీల విషయం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు స్పందిస్తూ ఎండ తీవ్రత ఎక్కువ ఉండడంతో ఉక్కపోత తట్టుకోలేక వచ్చిన రైతులు సభ స్థలం నుండి కాస్త ముందుకు వెళ్లి స్టాల్స్ వద్ద ఏర్పాటు చేసిన కూలర్ల ఫ్యాన్ల వద్ద నిలబడ్డారు తప్పితే సభ ఫెయిల్ కాలేదని గట్టిగా చెబుతున్నారు. ఇది పక్కన పెడితే సభ నుండి జనాలు బయటకు వెళ్లిన సందర్భంలో ఖాళీ కుర్చీలను ఫొటో తీసే ప్రయత్నం చేసిన ఒక వ్యక్తిని యూత్ కాంగ్రెస్ నాయకుడు ఫొటోలు ఫోన్ నుండి తొలగించాలని బతిమాలిన సందర్భం అందరిలో హాస్యస్పదమయ్యింది.

ఏది ఏమైనా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రైతులు నష్టపోవద్దనే ముఖ్యఉద్దేశంతో హుస్నాబాద్‌లో మరో రెండు రోజులు నిర్వహించే ఈ రైతు మహోత్సవ సభలో రైతులు పెద్ద ఎత్తున పాల్గొని అధునాతన వ్యవసాయ విధానం గురించి తెలుసుకుని అధిక లాభాలు వచ్చే పంటలను సాగు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మేదా వులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## మద్యానికి మంత్రి ఉన్నడు.. విద్యకు మంత్రి వద్దా...

### మాజీ మంత్రి హరీష్ రావు

**దుబ్బాక(అక్బర్‌పేటభూంపల్లి), జూన్ 6, ప్రభాతవార్త :** మద్యం శాఖకు మంత్రి ఉన్నాడు కానీ విద్యాశాఖకు మంత్రిని ఎందుకు నియమించలేదో సిఎం రేవంత్‌రెడ్డి చెప్పాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు డిమాండ్ చేశారు. శుక్రవారం దుబ్బాకలో నూతనంగా ఏర్పాటు చేసిన రజనీకాంత్ రెడ్డి ప్రైవేట్ స్కూల్‌ను ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యతో కలిసి మాజీ మంత్రి హరీష్ రావు ప్రారంభించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అతి తక్కువ ఖర్చుతో ఉన్నత విద్యాను అందించేందుకు కృషి చేసిన, కార్పొరేట్ స్థాయిలో నిర్మించి ఉన్నత ప్రమాణాలతో విద్యను అందించేందుకు కృషి చేస్తున్న స్కూల్ చైర్మన్ కోమటిరెడ్డి రజనీకాంత్ రెడ్డిని అభినందించారు. రాష్ట్రంలో విద్య వ్యవస్తను పూర్తిగా నిర్వీర్యం చేస్తుంది కాంగ్రెస్ సర్కార్ అన్నారు. ప్రభుత్వం ఏర్పాటై సంవత్సరం నర కావస్తున్న నేటికి విద్య శాఖకు మంత్రిని కేటాయించక పోడం సిగ్గు చేటన్నారు. కాని మద్యానికి మాత్రం మంత్రిని కేటాయించారు. రాష్ట్రంలో విద్య పట్ల ప్రభుత్వ వైకరి స్పష్టంగా ప్రజలకు కనిపిస్తుందన్నారు. అంతకుముందు మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు ఎమ్మెల్యేతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఆ తర్వాత కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి ల్యాబ్‌ను ప్రారంభించారు.కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఫారుక్‌హుస్సేన్, మాజీ మున్సిపల్‌చైర్‌పర్సన్ గన్నె వనిత భూమి రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఆర్టీసీ కార్మికుల సమస్యలు ప్రస్తావించకపోవడం బాధాకరం**

**సంగారెడ్డి మున్సిపాలిటీ జూన్ 6 ప్రభాతవార్త :** గురువారం రాష్ట్ర మంత్రి వర్గ సమావేశంలో ఆర్టీసీ కార్మికుల సమస్యల గురించి ప్రస్తావించకపోవడం బాధాకరమాని టీజేఎంయు రాష్ట్ర కార్యదర్శి పల్లె కృష్ణమూర్తి శుక్రవారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. తక్కువ జీతంతో విధులు నిర్వహిస్తూ, కుటుంబాలను పోషించుకుంటున్నామని,సమస్యల గురించి గతంలో రాష్ట్ర ప్రభుత్వానికి మంత్రి పొన్నం ప్రభాకర్కు వినతులు అందజేశామని, అయినప్పటికీ తమ సమస్యలు పరిష్కారం కాలేవని అన్నారు ఆర్టీసీలో మొత్తం 3026 పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఇప్పటికీ భర్తీ చేయలేదని అన్నారు. రాష్ట్రంలోని ఆర్టీసీ యూనియన్లు అన్ని ఒక్కతాటిపైకి వచ్చి కార్యాచరణ రూపొందించి ఉద్యమం చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. అప్పుడే తమ సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు.

**భూ సమస్యలు ఉంటే దరఖాస్తులు సమర్పించాలి : ఆర్డీవో**

పాపన్నపేట, జూన్ 6, ప్రభాతవార్త : భూ సమస్యలు ఉన్నవారు రెవెన్యూ సదస్సులలో దరఖాస్తులు సమర్పించాలని మెదక్ ఆర్డీవో రమాదేవి అన్నారు.శుక్రవారం మండల పరిధి నామాపూర్ లో భూ భారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమాన్ని పరిశీలించారు.భూ సమస్యల పరిష్కారానికి సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.వివిధ భూ సమస్యలు ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.దరఖాస్తులను పరిశీలించారు.తహసీల్దార్ సతీష్ కుమార్, ఆర్ఐ శరత్ తదితరులున్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

## భూ భారతితో భూ సమస్యలు పరిష్కారం

### -సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**చౌటకూరు, జూన్ 6, ప్రభాతవార్త:** భూభారతి చట్టంతో భూ సమస్యలు పరిష్కారం అవుతాయని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పోసానిపల్లి గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో కలెక్టర్ పాల్గొని రైతులతో ముఖాముఖిగా మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని నివృతి చేశారు. రైతులు అందచేసిన ధరఖాస్తులను కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

**విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలి...**

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని కలెక్టర్ వల్లూరు క్రాంతి సూచించారు. పోసానిపల్లిలో శుక్రవారం ఏర్పాటు చేసిన బడిబాట కార్యక్రమంలో కలెక్టర్ వల్లూరు క్రాంతి, అదనపు కలెక్టర్ మాధురి, డిఈఓ వెంకటేశ్వరులు పాల్గొని తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అందుకుంటే అందుకునే సౌకర్యాలపై కలెక్టర్ వివరించారు. నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాల్లోనే అందుతుందని గుర్తు చేశారు. గ్రామాల్లోని ప్రజలకు ప్రభుత్వ పాఠశాలలో విద్యను అందుకుంటే కలిగే ప్రయోజనాలపై మరింతగా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.

**నవోదయ విద్యాలయ భవన నిర్మాణానికి స్థలం పరిశీలన...**

జిల్లాకు మంజూరైన నవోదయ విద్యాలయాన్ని తాత్కాలికంగా సుల్తాన్‌పూర్ జేఎన్టీయూలోఈ విద్యా సంవత్సరం కొనసాగేలా భవనంను కలెక్టర్ వల్లూరు క్రాంతి విద్యాశాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ విద్యార్థులకు అనుకూలంగా ఉండేలా వారం రోజుల్లో మౌలిక సదుపాయాలు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. తరగతి గదులు, లైబ్రరీ, ల్యాబ్, వసతి గృహం వసతులను ఈ సందర్భంగా కలెక్టర్ పరిశీలించారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

### సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్




మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి పవన్

**చిన్నకోడూరు, జూన్ 6, ప్రభాతవార్త :**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఐ నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మంద పవన్ అన్నారు. చిన్నకోడూరు మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన మండల సీపీఐ 3వ మహా సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సిపిఐ ముందుకు సాగుతుందన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటీవరకు దేశ వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజల భవిష్యత్ అంధకారంలోకి నెట్టి వేయబడిందన్నారు. రోజు రోజుకూ దేశంలో పేదరికం పెరిగిపోతుందన్నారు.ప్రధాని మోడీ దేశంలోని పేద ప్రజల కోసం పనిచేయకుండా పెట్టుబడిదారుల కోసం పనిచేస్తున్నారని మండిపడ్డారు. దేశంలో కార్మికుల హక్కులను బిజెపి ప్రభుత్వం పూర్తిగా కాలరాస్తుందన్నారు. కార్మికవర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్‌లను తీసుకొచ్చి కార్మికులకు తీరని అన్యాయం చేస్తున్నారని వాపోయారు. మోడీ, అమిత్‌షా నియంతృత్వ పాలన సాగిస్తున్నారని తెలిపారు. ఆపరేషన్ కగార్ పేరుతో బూటకపు ఎన్‌కౌంటర్ల ద్వారా అమాయక అదివాసి, గిరిజనుల ప్రాణాలు తీస్తూ ధమనకాండ కొనసాగిస్తున్నారని వాపోయారు.ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలన్నారు. అపరేషన్ కగారు నిలిపి వేయాలని దేశ వ్యాప్తంగా వామపక్ష పార్టీల పిలుపు మేరకు చేపట్టే నిరసన ప్రదర్శనలలో సిపిఐ కార్యకర్తలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని కాంగ్రెస్‌సర్కారు అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలాలలో పాటు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ఛ్చేయాలన్నారు. రాజీవ్ యువ వికాసంకింద దరఖాస్తు చేసుకున్న ప్రతి అర్హుడికి రుణం మంజూరుచేసి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కిష్టపురం లక్ష్మణ్, నాయకులు బంక రాజయ్య, సుద్దాల బాలయ్య, గాజుల బాబు,వడ్లకొండ కనకయ్య, గుడుమల్ల పోచయ్య, బైకా రాములు, ఉడుతల దేవరాజు, ఎర్రోళ్ల చంద్రం తదితరులు పాల్గొన్నారు.

**నూతన కమిటీ ఎన్నిక**

సిపిఐ చిన్నకోడూరు మండల నూతన కమిటీని 11 మంది కౌన్సిల్‌తో ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా బంక రాజయ్య, సహాయ కార్యదర్శులుగా సుద్దాల బాలయ్య, గాజుల బాబులను ఎన్నుకున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ వివరించారు.




మాట్లాడుతున్న మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

## నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

**చిన్నశంకరంపేట, (చేగుంట),జూన్ 6,ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచి పూర్వవైభవం తీసుకురావడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ తెలిపారు. శుక్రవారం చేగుంటలో సుభాష్‌నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన గ్రామసభలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకిషన్, ఎంఈఓ, సంబంధిత ప్రధానోపాధ్యాయులు, గ్రామ ప్రజలతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలల ద్వారా మాత్రమే సాధ్యమని విద్యార్థుల సంఖ్య పెంపే లక్ష్యంగా సర్కారు బడుల్లో సౌకర్యాలను మెరుగుపరిచి ఊరు వాడ తిరిగి బడి ఈడు పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్పించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాల ప్రాముఖ్యత, ప్రభుత్వ పాఠశాలల ప్రయోజనాలు గురించి, పాఠశాలల్లో కల్పించే మౌలిక వసతులు, విద్యార్థినీ విద్యార్థులకు యూనిఫార్మ్, టెస్ట్ అండ్ నోట్ బుక్స్, అందించుట కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దుకుంటూ సదుపాయాలు మెరుగుపరుస్తూ విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్య అందిస్తున్నామని బడి ఈడు పిల్లలందరూ బడిలో చేరాలని గ్రామ ప్రజలకు విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. గ్రామ సభల్లో ప్రజల నుంచి ఫిర్యాదులు, సూచనలు వింటం వినడం జరిగిందని, వాటిని పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలు ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించడానికి ముందుకు రావాలని,దీనిద్వారా విద్య ప్రాముఖ్యతను పెంచడం లక్ష్యంగా ముందుకు పోతున్నామన్నారు..కలెక్టర్ బడిబాట కార్యక్రమాన్నివిజయవంతం నిర్వహించడానికి సహకరించాలని మరియు ప్రజలందరూ ఈ కార్యక్రమాన్ని సమర్థంగా ఉపయోగించుకోవాలని కోరారు. అనంతరం మండల కేంద్రంలో బడిబాట ర్యాలీలో కలెక్టర్ పాల్గొని బడిబాట గ్రామసభ విజయవంతానికి చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత విద్యాశాఖ అధికారులు ప్రజా ప్రతినిధులు,ప్రజలు,విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**భూ సమస్యల పరిష్కారం కోసమే భూ భారతి...**

**చిన్నశంకరంపేట, (చేగుంట),జూన్ 6,ప్రభాతవార్త:** భూసమస్యలు పరిష్కారానికి రైతులకు సులభతరమైన విస్తృత సేవలు అందించాలనే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన సదస్సులను జిల్లాలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సద్వినియోగం చేసుకోవాలనీ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. చేగుంట మండలం అనంతసాగర్ గ్రామంలోని కొనసాగుతున్న భూభారతి రెవెన్యూ సదస్సులకు శుక్రవారం కలెక్టర్ సందర్శించి దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యల పరిష్కారం అవుతాయని తెలిపారు. ధరఖాస్తు కోసం వచ్చే వారికి కేంద్రంలో ఏర్పాట్లు చేసిన హెల్ప్ డెస్క్ ద్వారా వారికి సహాయ సహకారాలు అందించాలని అన్నారు. రెండు బృందాలుగా రెవెన్యూ సిబ్బందిని నియమించి క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్ , శ్రీకాంత్ రెవెన్యూ సిబ్బంది రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**సన్న బియ్యం పంపిణీ లక్ష్యాలను సాధించాలి...**

**చిన్నశంకరంపేట, (చేగుంట),జూన్ 6,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం పేదలకు సన్న బియ్యం అందించాలని సంకల్పాన్ని నెరవేర్చేందుకు అధికారులు అంకితభావంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు.గురువారం సన్న బియ్యం పంపిణీ పై కలెక్టర్ చేగుంట మండల కేంద్రంలో పట్టణంలోని నిత్యవసర దుకాణాలను సందర్శించి పంపిణీ విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... మూడు నెలల సన్న బియ్యం జూన్ నెలలోనే సరఫరా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నందున అధికారులు సన్న బియ్యం పంపిణీ లో జాప్యం చేయరాదని వేగవంతం చేయాలన్నారు. మండల స్టాక్ పాయింట్లను సందర్శించి రిజిస్టర్‌లను పరిశీలించారు. సన్న బియ్యం పంపిణీ లో జాప్యం తగదని వేగవంతంగా చేపట్టాలన్నారు.

## గిరిజన బాలికల గురుకుల కళాశాలలో అడ్మిషన్లు

**నర్సాపూర్, జూన్ 6, ప్రభాతవార్త:** మండల పరిధిలోని నారాయణపూర్ గ్రామంలోగల గిరిజన బాలికల గురుకుల కళాశాలలో ఖాళీ ఉన్న సీట్ల భర్తీకై అడ్మిషన్లు నిర్వహిస్తున్నామని రీజినల్ కోఆర్డినేటర్ గంగారం, కళాశాల ప్రిన్సిపల్ లలితా దేవి తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మేరకు ఈ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో హెచ్ ఈ సి, సి ఈ సి గ్రూపులలో ఖాళీ ఉన్న సీట్లను భర్తీ కోసం కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నారాయణపూర్ గిరిజన బాలికల గురుకుల కళాశాలలో అడ్మిషన్లు పొందడానికి అర్హత,ఆసక్తిగల విద్యార్థులు ఈ నెల 13న తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని వారు సూచించారు. అర్హత గల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రీజినల్ కోఆర్డినేటర్ గంగారం, కళాశాల ప్రిన్సిపల్ లలితా దేవి లు అన్నారు.

## హత్య కేసును చేధించిన పోలీసులకు రివార్డులు

**న్యాల్‌కల్, జూన్ 6, ప్రభాతవార్త:** మండల పరిధిలోని రుక్మాపూర్‌లో ఒంటరి మహిళ రాణెమ్మ హత్య కేసును రెండు రోజుల్లోనే చేధించి నిందితుడికి జైలు ఊసలు లెక్కబెట్టించిన పోలీసు అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్పి పరితోష్ పంకజ్ శుక్రవారం రివార్డులు అందచేశారు. రుక్మాపూర్ గ్రామానికి చెందిన రాణెమ్మను అదే గ్రామానికి చెందిన యవకుడు హత్య చేసిన విషయం పాఠకులకు విధితమే. హత్య చేసును చేధించిన రూరల్ సిఐ జక్కుల హనుమంతు, ఎస్ఐ చల్లా రాజశేఖర్, సిబ్బంది తమ్మలి రాజశేఖర్, తమ్మలి సుభాష్, రవికుమార్, సాయికుమార్, భరత్ గౌడ్, భవానీ ప్రసాద్, క్రైమ్ పార్టీ సిబ్బంది సయ్యద్ అస్లాం, ఒందేవ్, ఆనంద్, హరినేత్రలకు జిల్లా ఎస్పి పరితోష్ పంకజ్ 10వేల రూపాయల రివార్డును అందచేసి ప్రత్యేకంగా అభినందించారు.



పోలీసులకు రివార్డులు అందచేస్తున్న ఎస్పి పరితోష్ పంకజ్

## మహిళలకు పరిశ్రమలపై అవగాహన

**నర్సాపూర్ జూన్ 6, ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంత స్వయం సహాయక బృందాల మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలని ఉద్దేశంతో అలీఫ్ సంస్థ అధ్యక్షురాలు రమాదేవి ఆధ్వర్యంలో ప్రపంచ బ్యాంకు నిధులతో భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న ర్యాంప్‌లో భాగంగా తెలంగాణ ప్రభుత్వం పరిశ్రమల శాఖ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థల సంయుక్తంగా నర్సాపూర్ లోని మండల సమైక్య కార్యాలయంలో ఒకరోజు అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో పాల్గొన్న అలీఫ్ సంస్థ అధ్యక్షురాలు రమాదేవి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారయ్యే ఔత్సాహిక మహిళలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అవగాహన అనంతరం పరిశ్రమల నిర్వహణపై ఉత్పత్తుల మార్కెటింగ్ పై మెలుకువలు నైపుణ్యం పై 15 రోజుల శిక్షణను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అంతేగాక పరిశ్రమలకు రిజిస్ట్రేషన్, బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం ఇప్పించడం జరుగుతుందన్నారు. ఈ పరిశ్రమల ఏర్పాటుపై స్వయం సహాయక బృందాల మహిళలకు అన్ని వివరాలు క్లుప్తంగా వివరించారు. ఈ మేరకు ఈ మహిళలు చిన్న చిన్న వ్యాపారాలతో పాటు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆమె సూచించారు. ఈ ర్యాంప్ అవగాహన సదస్సు కార్యక్రమంలో అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సరస్వతి,జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ మోహన్, జిల్లా వయోజన విద్యా అధికారి మురళి,అలీప్ ప్రాజెక్ట్ ఆఫీసర్ కాసిం మహమ్మద్, ప్రాజెక్టు కోఆర్డినేటర్ కిరణ్, నర్సాపూర్ మరియు శివంపేట మండలాల ఏపిఎంలు మార్గం గౌరీ శంకర్ వెంకటేశ్వర్లు, డియం జి.దత్తాత్రి, సీసీలు భాగ్య, రవీందర్, ఆంజనేయులు, పోచయ్య, భాగ్య, స్వప్న, మమత, కల్పన, సీఏలు బాలేష్, శివలక్ష్మి ృ నరేష్ శ్రీనివాస్,పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరం

**నర్సాపూర్ జూన్ 6, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 100 రోజుల యాక్షన్ ప్లాన్‌ను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని నర్సాపూర్ మున్సిపల్ కమిషనర్ రామకృష్ణారావు అన్నారు. శుక్రవారం వందరోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్యాలయంలో సిబ్బందికి ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో మున్సిపల్ సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఇందుకు అవసరమైన మందులను ఇచ్చారు. అంతేగాక పట్టణంలో తడి చెత్త పొడి చెత్త, హానికరమైన చెత్త వేరు చేయడంపై అవగాహన కల్పించారు. ఇది ఇలా ఉండగా పట్టణంలో మంచినీటి సరఫరా లో క్లోరినేషన్ ను పరిశీలించారు. మున్సిపల్ శానిటరీ శానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్ ఆధ్వర్యంలో వీధి కుక్కలకు ఆపరేషన్లను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ పి.రామకృష్ణారావు మాట్లాడుతూ 100 రోజుల యాక్షన్ ప్లాన్ ను అందరం కలిసి పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ మధుసూదన్, శానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రీకాంత్, వర్క్ ఇన్స్పెక్టర్ లు భూపాల్ వినీత్, వార్డు అధికారులు, పురపాలక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపూర్‌లో ఘనంగా బడిబాట

**నర్సాపూర్, జూన్ 6, ప్రభాతవార్త:** మండల పరిధిలో బడిబాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులు గ్రామాల్లో ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలంటూ నినాదాలు చేస్తూ ర్యాలీలు నిర్వహించారు. నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, ఎంపీపీ ఎస్ 1 పాఠశాల, ఎంపీపీ ఎస్ 2, ఎంపీపీఎస్ శివాలయం వీధి పాఠశాల, ఎంపీపీఎస్ జగన్నాథరావు కాలనీలోని పాఠశాలలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు.అదేవిధంగా మండల పరిధిలోని రుస్తుంపేట్, చిన్నచింతకుంట, తుజాల్పూర్ తదితర గ్రామాల్లో ఆయాపాఠశాలల ప్రధాన ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి ర్యాలీలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు మండల విద్యాధికారి తారా సింగ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం అన్ని వసతులు కల్పించిందని తెలిపారు. ఈ మేరకు బడి బయట ఉన్న పిల్లలను. ఇతర పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ లోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, విట్టల్, రాజప్ప, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు సర్వేష్ కళావతి, మండల పరిధిలోని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో పాటు సిఆర్పిలు నరసింహ చారి సుజాత పాల్గొన్నారు

## రైతులకు పంటలపై అవగాహన

**నర్సాపూర్ జూన్ 6, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఆవంచ గ్రామంలో శుక్రవారం ఐసిఏఆర్ వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు పంటలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు డాక్టర్ చిన్నబాబు నాయక్, డాక్టర్ జేసుదాసు మాట్లాడుతూ రైతులకు వివిధ వరి రకాల పంటలపై వచ్చే పురుగులు తెగుళ్ల నివారణ గురించి వివరించారు. అదేవిధంగా తక్కువ పెట్టుబడి తో ఎక్కువ దిగుబడులు వచ్చే వ్యవసాయ పద్ధతులను రైతులకు క్లుప్తంగా వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దీపిక, ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు.

## బడిబాటను విజయవంతం చేయాలి : ఎంఇవో

**పాపన్నపేట, జూన్ 6, ప్రభాతవార్త :** విద్యా శాఖ చేపట్టిన బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల విద్యాధికారి ప్రతాప్‌రెడ్డి కోరారు. పాపన్నపేటలో నిర్వహించిన గ్రామసభలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వబడులలోని సౌకర్యాలను, నాణ్యమైన విద్య గురించి అందరికీ తెలియజేసి విద్యార్థులను చేర్పించాలని సూచించారు. పాపన్నపేట ఉన్నత పాఠశాలకు చెందిన దృశ్య సంచిక, కరపత్రాలను, లఘు వీడియోను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్, గ్రామ పెద్దలు ఆకుల శ్రీనివాస్, శ్రీకాంతప్ప, నరేందర్‌గౌడ్, పంచాయతీ ఈవో నయీమ్, ఉపాధ్యాయులు అంజాగౌడ్, రజిత, నాగరాజు, యాదయ్య, రమేష్, మంగ నరసింహులు, రియాజ్, అంగన్ వాడీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి సహకరించండి : కార్పొరేటర్

**రామచంద్రాపురం, జూన్ 6, ప్రభాతవార్త:** భారతీనగర్ డివిజన్ పరిధిలోని నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు సహకరించాలని జోనల్ కమిషనర్ హేమంత్‌కు డివిజన్ కార్పొరేటర్ వెన్నవరం సింధూ ఆదర్శ్‌రెడ్డి వినతి చేశారు. శుక్రవారం జోనల్ కమిషనర్ హేమంత్, డిప్యూటీ కమిషనర్ సురేష్, ఇంజనీరింగ్ ఎస్ఈ శంకర్, పారిశుధ్య అధికారులతో కలసి కార్పొరేటర్ సింధూ డివిజన్ పరిధిలోని కాలనీల్లో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సింధూ మాట్లాడుతూ ఎల్ఐజి మెయిన రోడ్డు నుంచి మ్యాక్‌సొసైటీ కాలనీ అంబేద్కర్ విగ్రహం వరకు నల్ల కనెక్షన్, ఇతర పనులతో గుంతలు ఏర్పడి సమస్యగా మారిందని, సిసి రోడ్డు నిర్మాణానిని నిధులు మంజూరు చేయలని, మ్యాక్ సొసైటీ కాలనీలో కమ్యూనిటీ హాల్‌లో ఆగిపోయిన మిగిలిన పనుల పూర్తికి అధిక నిధులు మంజూరు చేయాలని కోరామ న్నారు. మ్యాక్ సొసైటీ కాలనీకి వెళ్లే దారిలో భేల్ స్థలంలో రోడ్డుకు ఇరువైపుల చెత్తచెదారం పేరుపోయిందని, భేల్ అధికారులతో చర్చించి శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్సి అవసరం ఉందన్నారు. చైన్ లింక్ మెషన ఏర్పాటుకు నిదులు మంజూరు చేసి పరిష్కారం చూపాలని వినతి చేశారు. ఇక్రిశాట్ ఫెన్సింగ్ ఏరియా రోడ్డులో ఇళ్లపై వేలాడుతున్న విద్యుత్ వైర్ల ఉన్న స్థంభాలను తొలగించి కొత్త స్థంభాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. డివిజన్ పరిధిలోని సమస్యలను కమీషనర్ దృష్టికి తీసుకుపోయి పరిష్కారానికి నిధులు మంజూరు చేయాలని వివరించినట్లు కార్పొరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో డిఈ దేవేందర్, ఏఈ ఫైజల్, మెడికల్ అధికారి విజయరామ్‌రావు, కాలనీ అధ్యక్షులు, సర్కిల్ డివిజన్ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఖాళీ సీట్ల భర్తీకి దరఖాస్తు చేసుకోవాలి : ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్

హుస్నాబాద్ టౌన్/అక్కన్నపేట, జూన్ 6, ప్రభాతవార్త : అక్కన్నపేట (హుస్నాబాద్) గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల బాలికలలో ఖాళీగా ఉన్న ఇంటర్ సీట్ల భర్తీకి విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ఆర్ మమత ఒక ప్రకటనలో తెలిపారు .ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో ఇంటర్ ఎంపిసి గ్రూపులో ఎస్టీ కేటరగిలో 25, బైపిసి గ్రూప్‌లో 15 సీట్లు ఖాళీగా ఉన్నాయని పదవ తరగతి పూర్తి చేసుకుని ఆసక్తి గల విద్యార్థులు ఈనెల 16వ తేదీ లోపు ఒరిజినల్ సర్టిఫికెట్‌లతో కళాశాలలో హాజరుకావాలన్నారు. పూర్తి వివరాల కోసం 9640546859కు సంప్రదించాలన్నారు.

## రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**సంగారెడ్డి టౌన్, జూన్ 6, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కోత్లాపూర్ గ్రామంలో శుక్రవారం రెవిన్యూ సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. రెవిన్యూ సదస్సులో రైతులు అందచేసిన ధరఖాస్తులను తహసీల్దార్ బి జయరాం అందుకుని రైతులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఆర్ఐ ప్రవీణ్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య : ప్రధానోపాధ్యాయురాలు సునీత



సమావేశంలో మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయురాలు సునీత

## ప్రధానోపాధ్యాయురాలు సునీత

**జిల్లేడుచౌదరిగూడెం,జూన్6,ప్రభాతవార్త:** పిల్లలకు ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత అన్నారు. శుక్రవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన గ్రామసభ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. తమ పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థిని తమ సొంత పిల్లలుగా భావించి విద్యను అభ్యసింపజేస్తున్నట్లు వివరించారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమపై నమ్మకం ఉంచి ప్రభుత్వ పాఠశాలకు పిల్లలను పంపించాలని సూచించారు. ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం అనేక వసతులు కల్పిస్తున్నట్లు వివరించారు. ప్రైవేటు పాఠశాల మోజులో పడి డబ్బులు వృదా చేసుకోవద్దని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు విద్యా బోదన చేస్తారని ఆమె పెర్కొన్నారు. నేడు ఎంతో మండల ఉన్నత స్థాయిలో ఉన్నవారు గతంలో ప్రభుత్వపాఠశాలలో చదువుకున్నవారేనని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారు ఎంతో మంది డాక్టర్లు, కలెక్టర్లు, ఇంజనేయర్లు అయ్యారని ఆమె తెలిపారు. ప్రైవేటు విద్యా కేవలం గొప్పలకు మాత్రమేనని ఆమె అన్నారు. ప్రతి ఒక్కరు తమ ఉపాధ్యాయులపై నమ్మకం ఉంచి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శంకర్,శివలింగమ్మ,నరేందర్,సుశీల, శ్రీనివాస్, శిరీష, నీలమోహన్‌నాయక్,, ఉన్నారు.

# తెలంగాణలో కాషాయ జెండా ఎగురవేయడం ఖాయం

## ..బిజేపి జిల్లా ఉపాధ్యాక్షులు రాము యాదవ్

**పెద్దేముల్,జూన్6,ప్రభాతవార్త:** రాబోయే రోజులలో తెలంగాణలో కాషాయ జెండా ఎగురవేయడం ఖాయమని బిజేపి జిల్లా ఉపాధ్యక్షులు రాము యాదవ్‌అన్నారు. బిజేపి మండల నూతన కమిటికి ఎన్నికైన సభ్యులకు శుక్రవారం పెద్దేముల్ మండలం మంబాపూర్‌లో నియామక పత్రాలు అందజేశారు,ఈసందర్భంగారాముయాదవ్ మాట్లాడుతూ 11 సంవత్సరాలు గడుస్తున్న ఎక్కడ అవినీతి లేని ప్రభుత్వం బిజేపి ప్రభుత్వమని అది నరేంద్రమోడి కేసాధ్యమనిఅన్నారు. రాబోవుస్థానికఎన్నికలలోబిజేపి సత్తాచాటాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన ఏ హామీలను నెరవేర్చలేదని విమర్శించారు. బిఆర్ఎస్‌పార్టీని కూడా ప్రజలు నమ్మేస్థితిలో లేరని, రాబోయే రోజులలో నరేంద్రమోడి ప్రభుత్వం రావడం ఖాయమని ధీమావ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలోమండలపార్టీ అధ్యక్షుడువీరేశం, జిల్లా కార్యదర్శియాదన్న, కార్యవర్గసభ్యుడు దొడ్డ సందీప్‌కుమార్, మండల మాజీ అధ్యక్షుడు యాదయ్యగౌడ్,వెంకట్‌రాంరెడ్డి, నరసింహ, ప్రదీప్, నరేష్, వెంకట్, పరుశురామ్ తదితరులు పాల్గొన్నారు.



నియామక పత్రాలు అందజేస్తున్న జిల్లా ఉపాధ్యాక్షుడు

### నవసమాజ నిర్మాణం కోసం

## ప్రతిఒక్కరు ముందుకు రావాలి



కందనెల్లితాండా వద్ద రోడ్డుపై గుంతలలో మట్టి పోస్తున్న

.తహసిల్దార్ వెంకటేష్ ప్రసాద్

**పెద్దేముల్, జూన్6, ప్రభాతవార్త:** నవసమాజ నిర్మాణం కోసం ప్రతిఒక్కరు ముందుకు రావాలని మండల తహసిల్దార్ వెంకటేష్ ప్రసాద్ పిలుపునిచ్చారు. పెద్దెముల్ మండలంలోని కందనెల్లితాండా, ఇందూరు గ్రామాలలోని ప్రధానరోడ్డుపై గుంతలు పడటంతో శుక్రవారం అట్టి గుంతలలో మట్టి ( మొరం) వేయించారు.ఈ సందర్భంగా తహసిల్దార్ వెంకటేష్ ప్రసాద్ మాట్లాడుతూ సమాజం మనకు ఏమ ఇచ్చింది అని కాదు సమజానికి మనము ఏ చేశామని మనలోమనంప్రశ్నించుకోవాలని అన్నారు. ప్రతి దానికి ప్రభుత్వంపై ఆధారపడకుండా ప్రతిఒక్కరు శ్రమదానం చేసేందుకు ముందుకు రావాలని అన్నారు. గ్రామాలు బాగుంటేనేరాష్ట్రం బాగుంటుందని, రాష్ట్రాలు బాగుపడితేనే దేశం బాగుపడుతుందని అన్నారు. అందుకు తమ తమ గ్రామాలలో యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిశ్రమదానం చేయాలని అన్నారు. ఊరు నుంచి తీసుకున్నది ఇచ్చెయాలి లేదంటే లావైపోతామని శ్రీమంతుడి సినిమాలోని డైలాగ్‌ను గుర్తుచేశారు. ప్రకృతి పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతిఒక్కరు తమ తమ ఇంటి ముందు రెండు మొక్కలను నాటాలని అన్నారు. చెట్లు ప్రగతికి మెట్లని అందుకు ప్రతిఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

### విత్తన ఎంపికలో రైతులు మేళకువలు పాటించాలి : ఏవో

**అల్లాదుర్గం, జూన్ 6, ప్రభాతవార్త:** పంటల సాగులో విత్తన ఎంపిక ముఖ్యమని, విత్తన ఎంపికలో పాటించాల్సిన పద్ధతులపై మండల వ్యవసాయ అధికారి రాజేష్‌కుమార్ అవగాహన కల్పించారు. శుక్రవారం మండల పరిధిలో నిర్వహించిన రైతు సదస్సులో పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు. పంటల సాగులో రైతులకు పాటించాల్సిన యాజమాన్య పద్ధతులపై వివరించారు. రైతులు విత్తనాలు కొనేముందు విత్తన పాకెట్‌లపై ఉన్న వివరాలను (తయారు తేది, గడువు తేది, లాట్ నంబర్ తదితర) సరి చూసుకోవాలని సూచించారు. విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసిన రశీదులను పంటలు చేతికి అందే వరకు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఏర్పిసైడ్, టలరెంట్, పత్తి రకం కొనుగోలు చేయరాదన్నారు. హెచ్‌టి కాటన్ రకం దేశంలో నిలుపుదల చేశారని, అది క్యాన్సర్‌కు కారణం అని గుర్తు చేశారు. గుర్తు తెలియని వ్యక్తుల నుంచి తక్కువ ధరకు వస్తున్నాయని అని ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేయరాదని, అలాంటి వారి వివరాలను పోలీసులకు, వ్యవసాయ అధికారులకు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో ఏఈఓ రాజు, రైతులు పాల్గొన్నారు.

### రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి

### డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ పర్సశ్యామ్‌రావు

**రామచంద్రాపురం, జూన్ 6, ప్రభాతవార్త:** రైతులు రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మాల జంగం మహేశ్వరుల సంక్షేమ శాఖ అధ్యక్షులు, సంగారెడ్డి జిల్లా డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ పర్స శ్యామ్‌రావు అన్నారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఉస్మాన్‌నగర్ వార్డు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన రెవిన్యూ సదస్సులో శ్యామ్‌రావు పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ సంగ్రాంరెడ్డి, రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ శ్రీకాంత్, రెవిన్యూ అధికారులు, పోలీసు అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## విలేకరిని పరామర్శించిన బిజెపి నేత విష్ణువర్ధన్ రెడ్డి



సంజయ్‌కుమార్‌ను పరామర్శిస్తున్న విష్ణువర్ధన్ రెడ్డి

**షాద్‌నగర్, ప్రభాతవార్త,జూన్6:** బైకుప్రమాదంలోగాయపడిన షాద్‌నగర్ ఆంధ్రజ్యోతి సీనియర్ విలేకరి సంజయ్ కుమార్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడుపాలమూరువిష్ణువర్ధన్‌రెడ్డిపరామర్శించారు. ప్రమాదానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట బిజెపి నాయకులు కుడుముల బాల్‌రాజ్, అనిల కుమార్ గౌడ్ ఉన్నారు.

## తల్లిదండ్రులు లేని విద్యార్థులకు 100, శాతం రాయితీ

### స్కూల్ ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు సిద్దు




నూతన భవనం ఏర్పాటు చేసిన సాయి విద్యానికేతన్ స్కూల్

**కోట్‌పల్లి,జూన్ 6,ప్రభాతవార్త;** కోట్‌పల్లి మండల కేంద్రంలో నర్సరీ నుండి 7,వ తరగతి వరకు విద్యాబోధన చేయడం జరుగుతుందని సాయి విద్యానికేతన్ స్కూల్ ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు సిద్దు అన్నారు. శుక్రవారం నాడు కోట్‌పల్లి మండల కేంద్రంలో సాయి విద్యానికేతన్ స్కూల్ పాత భవనం నుంచి నూతన ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థులకు చదువుకోవాలనే ఆశ ఉండి ఆర్థిక పరిస్థితుల కారణంగా చదువు మానేసిన తల్లిదండ్రులకు సంరక్షకులకు సాయి విద్యా నికేతన్ స్కూల్ వారు తల్లి లేదా, తండ్రి ఎవరైనా ఒక్కరు మాత్రమే ఉన్న వారికి స్కూల్ ఫీజులో 50, శాతం రాయితీ ఇవ్వడం జరుగుతుందన్నారు. అదే విధంగా తల్లి దండ్రులు ఇద్దరు లేకుండా ఉంటే వారికి స్కూల్ ఫీజులో 100, శాతం రాయితీ ఇవ్వడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితులకు అనుకూలంగానే తక్కువఫీజులతో 100,శాతం విద్యార్థులతో మార్పునూ చూపిస్తూమంచివిద్యానుఅందించడంజరుగుతుందని వారు పేర్కొన్నారు

### ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశానికి కౌన్సిలింగ్‌ఖాళీ సీట్ల భర్తీకి పిలుపు

**కొత్తూరు,ప్రభాతవార్త,జూన్6:**కొత్తూరుగిరిజన గురుకులంలో ఇంటర్ మొదటిసంవత్సరం ప్రవేశాలకోసం ఈనెల9న బాలురకు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు గురుకులం ప్రిన్సిపల్ బి.బాలాజీ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండల పరిధిలోని జెపి దర్గా, ఇన్ముల్‌నర్వ గ్రామ పాఠశాలలో ఈకౌన్సిలింగ్ నిర్వహించబడుతుందని, కౌన్సిలింగ్‌కు హాజరయ్యే విద్యార్థులు బదిలీ సర్టిఫికెట్ పదవతరగతి మెమో, కులం,ఆదాయ ధృవీకరణ పత్రము, ఆధార్‌జిరాక్సు, తదితర ధృవపత్రాలనుతీసుకొనికౌన్సిలింగ్‌కు హాజరుకావాలని ప్రిన్సిపల్ బాలాజీ పేర్కొన్నారు.

# రైతులు భూ భారతి రెవెన్యూ సదస్సు స్వదినియోగం చేసుకోండి

## తహశీల్దార్ శ్రీనివాస్

**కోట్‌పల్లి,జూన్ 6,ప్రభాతవార్త;**

రైతులు భూ భారతి చట్టం ద్వారా రైతులు నెలకోన్న సమస్యల భూ భారతి రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు చేసుకుంటే వాటిని పరిష్కరించడం జరుగుతుందని తహశీల్దార్ శ్రీనివాస్ అన్నారు.

శుక్రవారం నాడు కోట్‌పల్లి మండల కేంద్రంలో భూ భారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారుమాట్లాడుతూ. గతంలో ధరణి లోపల వల్ల ఇబ్బందులు పడ్డ రైతులు భూ సమస్యలు ఉంటే నేరుగా మీ గ్రామంలోని భూ భారతి రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకున్నట్లు అయితేవాటిని పరిష్కరించడం జరుగుతుందన్నారు. భూ భారతి చట్టం రైతులకు చుట్టంలాంటిందన్నారు. రికార్డులో పేర్లు, తప్పుగా నమోదు, సాదాబైనామా, మ్యుటేషన్, వంటివి ఇతర ఏమైనా భూ సమస్యలు ఉంటే నేరుగా రెవెన్యూ సదస్సులోరైతులుదరఖాస్తులు చేసుకోవాలని వారుపేర్కొన్నారు, ఈకార్యక్రమంలో ఆర్ఐ, భాగ్యలక్ష్మి, తహశీల్దార్ సిబ్బంది జగ్గదీష్, బాల్‌రాజ్, తదితరులు పాల్గోన్నారు,



ఫైలెనం,06కెటిపి02,

## మహిళలు పారిశ్రామిక వేత్తలుగా రాణించాలి

### ఆలీప్ సంస్థ కమిటీ మెంబర్ మల్లిక సూచన



**చేవెళ్ల,జూన్6, ప్రభాతవార్త:** మహిళలుపారిశ్రామిక వేత్తలుగా రాణించేందుకు ప్రభుత్వం చేయూత నిస్తుందని అసోసియేషన్ అఫ్ లేడీ ఎంటర్ప్రేనియర్ ఆఫ్ ఇండియా కమిటిమెంబర్‌మల్లికఅన్నారు.శుక్రవారం చేవెళ్ల మండల కేంద్రంలోని మహిళ సమాఖ్య భవనంలో మహిళలను పారిశ్రామిక వెత్తలుగా తిర్చిదిద్దేందుకు ప్రపంచబ్యాంకునిధులతోభారతప్రభుత్వం నిర్వహిస్తున్న రైసింగ్ అండ్‌యాక్సలెరేటింగ్‌ఎంఎస్‌ఎంఇపార్ఫార్మన్స్ లోభాగంగా తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమల శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, గ్రామీణపేదరిక నిర్మూలన సంస్థలు సంయుక్తంగా అవగాహనసదస్సును నిర్వహించారు.ఈసందర్భంగా అసోసియేషన్ అఫ్ లేడీ ఎంటర్ప్రేనియర్ ఆఫ్ ఇండియా కమిటి మెంబర్‌మల్లీక మాట్లాడుతూఉత్పత్తులమార్కెటింగ్ మెళుకువలు నెర్చుకొవాలన్నారు. మహిళలువృత్తిలోనినైపుణ్యతనుసాధించేందుకు శిక్షణాతరగతులు నిర్వహిస్తామన్నారు. మహిళలు ముందుకు వస్తే బ్యాంకుల ద్వారా రుణాలను ఇప్పిస్తావన్నారు.భ్యాంకు రుణాలనుసద్వినియోగం చేసుకుని స్వయం సహయక సంఘాలమహిళలు వ్యాపారం చేసేందుకు ముందుకు రావాలన్నారు. చేవెళ్ల మండలపెర్ప్‌ఎపిఎంశోభ, అలీప్‌సిసిలుపెబ్బీర్,ప్రభాకర్,సాగర్,నర్సింలు, శ్రీనివాస్,మానయ్య,యాదయ్య పాల్గోన్నారు.

## మున్సిపల్ ఇన్‌స్పెక్టర్ ఇలియాస్ జన్మదిన వేడుకలు



:మున్సిపల్ అధికారి ఇలియాస్ జన్మదిన వేడుకలు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జూన్6 :** షాద్‌నగర్ మున్సిపల్ వర్క్ ఇన్‌స్పెక్టర్ ఇలియాస్ జన్మదిన వేడుకలను మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ సునీత సమక్షంలో నిర్వహించారు.మున్సిపల్‌సిబ్బంది కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బక్రీద్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి ఇన్‌స్పెక్టర్ గంగాధర్



**కడ్తాల్,జూన్ 6,ప్రభాతవార్త:** బక్రీద్ పండుగను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలనికడ్తాల్ పోలీస్ ఇన్స్పెక్టర్ గంగాధర్ అన్నారు.బక్రీద్ పండుగను పురస్కరించుకొని శుక్రవారం కడ్తాల్ పోలీస్ స్టేషన్ లో ఇన్స్పెక్టర్ గంగాధర్ అధ్వర్యంలో శాంతి సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ బక్రీద్ సందర్భంగా ముస్లిం సోదరులు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. పండుగల సమయంలో ఒకరినొకరు గౌరవించుకోవాని, దీంతో అందరి మధ్య సోదర భావంమరింత పెంపొందుతుందనితెలిపారు.మసీదులవద్దప్రార్థనలుప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలన్నారు. సమావేశంలో ఎస్సైలు శివప్రసాద్, చంద్రశేఖర్, ముస్లింపెద్దలు,మండలనాయకులు పాల్గొన్నారు.

## బడీడు పిల్లలను బడిలో చేర్పించాలి

### .మాజీ కోఆప్షన్ సభ్యులు నసీర్




ప్రతిజ్ఞ చేస్తున్న నాయకులు, ఉపాధ్యాయులు

**పెద్దేముల్, జూన్ 6, ప్రభాతవార్త:** బడీడు పిల్లలను బడిలో చేర్పించేందుకు ప్రతిఒక్కరు కృషిచేయాలని మండల మాజీ కోఆప్షన్ సభ్యులు నసీర్ అన్నారు. బడిబాటకార్యక్రమంలో భాగంగా శుక్రవారం పెద్దేముల్ మండలం గాజీపూర్ అంగన్‌వాడి కేంద్రంలో బడిబాట కార్యక్రమం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగానసీర్ మాట్లాడుతూ విద్యాబివృద్ది కోసం ప్రతిఒక్కరు కృషిచేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే క్వాలిఫైడ్ టీచర్లు ఉంటారని చెప్పారు. పిల్లల తల్లిదండ్రులుప్రభుత్వ పాఠశాలలకే పిల్లలను పంపాలని కోరారు. ప్రధానోపాధ్యాయులు జయశ్రీ, గ్రామకమిటి అధ్యక్షుడు ప్రకాష్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శిసుశీల,అంగన్‌వాడి టీచర్ జహంగీర్ బేగం పాల్గొన్నారు.

## ఘట్‌కేసర్ సబ్‌రిజిస్ట్రార్‌గా నవీన్

**ఘట్‌కేసర్, జూన్ 6, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ సబ్‌రిజిస్ట్రార్‌గా నవీన్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. గత 9 నెలలుగా అనిల్‌కుమార్ ఇంచార్జ్ ఎస్ఆర్ఓగా విధులు నిర్వహించారు. నూతన సబ్‌రిజిస్ట్రార్ నవీన్ హైదరాబాద్ ఆర్ఓ కార్యాలయం నుంచి బదిలీపై ఘట్‌కేసర్‌కు వచ్చారు. గతంలో ఇక్కడ కొద్ది రోజుల పాటు పనిచేసిన ఎస్ఆర్ఓ హనుమంతరావు పటాన్‌చెరులో జరిగిన ఏసీబీ కేసులో సస్పెండ్‌కు గురైన విషయం విధితమే. ఈసందర్భంగా ఎస్ఆర్ఓగా బాధ్యతలు స్వీకరించిన నవీన్‌ను తెలంగాణ రియల్టర్ల అసోసియేషన్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు టి.మహేశ్ మర్యాదపూర్వకంగా కలిపి శాలువాతో సన్మానించారు.

## ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి

**ఘట్‌కేసర్, జూన్ 6, ప్రభాతవార్త:** బడీడు పిల్లలను పాఠశాలలో చేర్పించాలని గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కొమిరెడ్డి పాపిరెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది శు క్రవారం బడిబాట ర్యాలీ నిర్వహించారు. ఘట్‌కేసర్ మున్సిపల్ అంబేద్కర్ నగర్, గ్రంథాలయ పరిసరాల్లో బ్యానర్లు ప్రదర్శిస్తూ పిల్లలను బడీలో చేర్పించాలని సూచించారు. టీచర్లు, తల్లిదండ్రులు, డ్వాక్రా గ్రూపు మహిళలతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలు ఉన్నాయని తమ పిల్లలను సర్కార్ బడికి పంపించాలని తల్లిదండ్రులను జిహెచ్‌ఎం కోరారు.

## ఘనంగా బోనాల ఉత్సవాలు

**షాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** షాబాద్‌మండల కేంద్రంలో బొడ్రాయి బోనాల ఉత్సవాలను శుక్రవారంఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు సాంప్రదాయదుస్తులు ధరించి బోనాలను అలంకరించుకొని భాజ భజంత్రీలు డప్పు వాయిద్యాల మధ్య భారీ ఊరేగింపుగా బొడ్రాయి వద్దకు చేరుకున్నారు. అనంతరం నైవేద్యం సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. బొడ్రాయి పండుగ సందర్భంగా గ్రామాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు.


మర్కుక్‌లో బడిబాట కార్యక్రమం నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

## మర్కుక్ మండలంలో బడిబాట

**మర్కుక్, జూన్ 6 (ప్రభాతవార్త):** మండలంలో శుక్రవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బడీడు పిల్లలు బడిలో చేరాలని అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశం, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరితాదేవి, ఉపాధ్యాయులు భూజాత, వందన, రమేష్, పద్మారెడ్డి, నాగేశ్వర్‌రావు, రమణారావు, గణేష్, సిద్దయ్య, కవిత, బుచ్చయ్య, స్వామి, జగన్నాథం, శైలజ, హేమలత, శకుంతల, కార్యదర్శి క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

**బెజుగామ గ్రామంలో...**


మాట్లాడుతున్న ఉపాధ్యాయులు

**గజ్వేల్ టౌన్, జూన్ 6 (ప్రభాతవార్త):** గజ్వేల్ మండలం బెజుగామ గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని అవగాహన ర్యాలీ నిర్వహించి తల్లిదండ్రులను, ప్రజలను కోరారు. అనంతరం ఉపాధ్యాయులు కె.నర్సింహారెడ్డి మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలమణి, శంకరయ్య, జ్యోతి, కనకరాజు, సోయల్, అంగన్వాడి టీచర్ సునీత, పద్మ, గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బెజుగామ శివారెడ్డి పాల్గొన్నారు.

**కోనాపూర్ గ్రామంలో...**


మాట్లాడుతున్న టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ రాజులు

**గజ్వేల్, జూన్ 6 (ప్రభాతవార్త):** గజ్వేల్ మండలం కోనాపూర్ గ్రామంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ బి.రాజులు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు తల్లిదండ్రులు పిల్లలను పంపి వారి కష్టార్జితం వృధా చేసుకోకుండా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను బోధిస్తున్నామని, అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ప్రజ్ఞాపూర్‌కు చెందిన సింగర్ ప్రవీణ్ ఆధ్వర్యంలో కళాబృందం సభ్యులు పాటల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య : డిఇవో


మాట్లాడుతున్న డిఈఓ శ్రీనివాస్‌రెడ్డి

**కొండపాక, జూన్ 6, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యాబోధన జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సిర్సనగండ్ల ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులే అన్ని రంగాల్లో రాణిస్తారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేలా ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ద్వారా, కంప్యూటర్ విద్య అందుతుందన్నారు. మండలంలోని అన్ని పాఠశాలల్లో తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించాయని తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం, జయప్రకాష్‌రెడ్డి, ఉపాధ్యాయులు మహదేవ్, రమణ, భూలక్ష్మి, స్వప్న, జ్యోతి, సుజాత, సరస్వతి, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేద్దాం : ఎంపిడివో

**అల్లాదుర్గం, జూన్ 6, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని ఎంపిడిఓ చంద్రశేఖర్, ఎంఈఓ ధనుంజయలు అన్నారు. శుక్రవారం అల్లాదుర్గంలోని పంచాయితీ కార్యాలయంలో బడిబాట కార్యక్రమంపై గ్రామసభను నిర్వహించారు. కార్యక్రమానికి తల్లిదండ్రులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, మాజీ ప్రతినిధులు హాజరు కాగా ఎంపిడిఓ, ఎంఈఓలు మాట్లాడుతూ బడిఈడు చిన్నారులందరూ ప్రభుత్వ పాఠశాల్లోనే విద్యను అందుకునేలా ఎవరికి వారు తమవంతు సహకారం అందించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అందుతున్న సౌకర్యాలపై (ఉచిత విద్య, ఉచిత మధ్యాహ్న భోజనం, ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు, డిజిటల్ తరగదులు తదితర) వివరించారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి ప్రభాకర్, ఉపాధ్యాయులు వీరప్ప వేణుమాధవ్, కృష్ణ, మోతిలాల్, మహేష్, సత్యనారాయణ, నాగరాజు, బేబీ, రామకృష్ణ, ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య

**దుబ్బాక(అక్బర్‌పేటభూంపల్లి), జూన్ 6, ప్రభాతవార్త :** ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఎనగుర్తి గ్రామంలో గ్రామసభను శుక్రవారం ఏర్పాటుచేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఇవో అంజయ్య, రెవెన్యూఅధికారి మల్లికార్జున్‌రెడ్డి హాజరై మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య, నాణ్యమైన భోజనం, మౌలిక వసతులు ఉన్నాయన్నారు.ప్రభుత్వ బడులను బలోపేతం చేయడంలో గ్రామస్తుల పాత్ర ప్రధానమైన విషయాన్ని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమ్మఆదర్శ కమిటీ చెర్మన్ శ్రీమతి కవిత, గ్రామ మాజీ సర్పంచ్ బి.శంకర్, ప్రాథమిక పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొనడం జరిగింది. అనంతరం ఎనగుర్తి ఉన్నత పాఠశాలలో చదివి పదో తరగతి ఫలితాల్లో మండలంలో ద్వితీయ స్థానం 520మార్కులు సాధించిన విద్యార్థి హర్షత్‌ను తహశీల్దార్ మల్లికార్జున్ రెడ్డి సన్మానించి రూ.ఒక వేయి నగదు బహుమతిని అందించి అభినందించడం జరిగింది.


విద్యార్థిని సన్మానిస్తున్న దృశ్యం

# దోచుకున్న డబ్బును పంచుకుంటున్న బిఆర్ఎస్ నేతలు

## మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు


లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు అందిస్తున్న మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌రావు

**రామాయంపేట, జూన్ 6, ప్రభాతవార్త :** శుక్రవారం రామాయంపేట ఫంక్షన్ హాల్లో ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారులకు మంజూరి పత్రాలు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 సంవత్సరాల పాటు దోచుకున్న డబ్బును టిఆర్ఎస్ పార్టీ నాయకులు సేవా కార్యక్రమాల పేరిట పంచుకున్నారని విమర్శించారు. ప్రస్తుతం ఆ పార్టీ మూడుముక్కలాటగా మారిపోయింది చెప్పారు. రామాయంపేటలో 366 గృహ నిర్మాణ లబ్ధిదారులకు మంజూరి పత్రాలు అందజేయడం జరిగిందని, పేదలకు సొంతింటి కల సహకారం చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం నియోజకవర్గంలో సత్ఫలితాలు దిశగా ముందుకు పోతుందన్నారు. గత ప్రభుత్వం మెదక్ నియోజకవర్గ సంక్షేమాన్ని విస్మరించిందని ఎద్దేవా చేశారు. మన ప్రభుత్వం వచ్చిన వెంటనే 16 నెలల్లోనే నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసి ప్రత్యక్షంగా కనపడుతుందన్నారు. నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ నియోజకవర్గంలో సమర్థవంతంగా అమలవుతుందన్నారు. విద్యా, వైద్యం ప్రధాన ఎజెండాగా ముందుకు పోతూ కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలకు వసతులు కల్పిస్తూ భవిష్యత్ తరాలు మన పిల్లలు నాణ్యమైన ,గుణాత్మక విద్య అందించాలనే ఉద్దేశంతో, అలాగే రామాయంపేట మెయిన్ రోడ్ లో 25 ఎకరాలలో రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మించే విధంగా ముందుకు పోతున్నామన్నారు నియోజకవర్గంలో ప్రజలందరూ బాగుండాలి ....ప్రజల సమస్యలు తీరాలని, మీ కుటుంబ సభ్యుల్లో ఒకరిగా పనిచేసి నియోజకవర్గ అభివృద్ధి సంక్షేమానికి కట్టుబడి ఉంటామన్నారు. మాటలు తక్కువ చేతలు ఎక్కువగా చేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని చెప్పారు. అనంతరం గృహ నిర్మాణ లబ్ధిదారులకు 366 మంజూరి పత్రాలు అందించారు. కార్యక్రమంలో హౌసింగ్ పీడీ మాణిక్యం, రామాయంపేట మున్సిపల్ కమిషనర్, దేవేందర్, ఎంపీడీవో, సజీలుద్దీన్, టిపిసిసి అధికార ప్రతినిధి పల్లె రామచంద్రగౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చౌదరి సుప్రభాతరావు, రమేష్‌రెడ్డి, సరాఫ్ యాదగిరి, గజవాడ నాగరాజు,అల్లాడి వెంకటి, సుంకోజు దామోదర్, సంబంధిత ప్రజాప్రతినిధులు, గృహ నిర్మాణ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మనోహర్‌యాదవ్

## మోడి హయాంలోనే దేశం
### అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది : మనోహర్‌యాదవ్

**గజ్వేల్, జూన్ 6 (ప్రభాతవార్త):** దేశ ప్రధానిగా నరేంద్రమోడి 11 సంవత్సరాలు పూర్తిచేసుకొని ప్రపంచంలో నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దారని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్‌యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో దేవులపల్లి మనోహర్‌యాదవ్ అధ్యక్షతన పదాధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడి నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలుచేసిన పథకాలను ప్రజలకు చేరవేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో బలగాలు ప్రదర్శించిన ధైర్య సాహసాలు ప్రతి భారతీయునికి గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి కౌన్సిల్ సభ్యులు చెప్యాల వెంకట్‌రెడ్డి, పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శి నాయిని సందీప్‌కుమార్, అభివృద్ధి కార్యక్రమాల కన్వీనర్ మంద వెంకటేష్, పట్టణ ఉపాధ్యక్షుడు మైస విజయ్, వడ్డేపల్లి ప్రసాద్, చెన్నోజి నీరజ, పట్టణ కార్యదర్శి చిక్కుడు ప్రసాద్, పంజాల శివకుమార్‌గౌడ్, కోశాధికారి లింగంపల్లి హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నించే తత్వాన్ని పౌరసమాజం అలవర్చుకోవాలి
### -కేంద్ర సమాచార మాజీ కమిషనర్, మాజీ ప్రొఫెసర్ మాడభూషి శ్రీధర్

**జగదేవ్‌పూర్, జూన్ 6 (ప్రభాతవార్త):** ప్రశ్నించే తత్వాన్ని పౌరసమాజం అలవర్చుకోవాలని కేంద్ర సమాచార మాజీ కమిషనర్, నల్సార్ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ మాడభూషి శ్రీధర్ అన్నారు. జగదేవ్‌పూర్ మండలకేంద్రంలోని కేశిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి గార్డెన్స్‌లో శుక్రవారం గజ్వేల్ ప్రెస్‌క్లబ్ 25 ఏళ్ల వేడుక సందర్భంగా జర్నలిస్టులు-విలువలు, పౌర సమాజం అనే పాత్ర అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన ప్రధానవక్తగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చచ్చిపోవడానికి సిద్దమైన వాడు సౌనికుడైతే, పౌర సమాజ సైనికుడు జర్నలిస్టు అని అన్నారు. ఏకే47 తుపాకీతో కాలిస్తే చావడం లేదా చంపడం మాత్రమే జరుగుతుందని, ఒక ప్రశ్న కోట్లాది మందిని ఆలోచింపజేస్తుందని అన్నారు. తాను సమాచార కమిషనర్‌గా 25వేల ప్రశ్నలకు జవాబులు ఇచ్చానని, జర్నలిస్టుగా ఎమర్జెన్సీ సమయంలో ఇందిరా గాంధీకి వ్యతిరేకంగా వార్తలు రాశానని గుర్తుచేశారు. తెలంగాణ కోసం 75 ఏళ్ల పోరాటం ఫలించడంలో తన పాత్ర కూడా ఉందని అన్నారు. కార్యక్రమంలో టియూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఖాజా విరాహత్‌అలీ, టియుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు రంగాచారి, ప్రధానకార్యదర్శి అరుణ్‌కుమార్, జగదేవ్‌పూర్ ఎంపిడిఓ రాంరెడ్డి, ఎస్ఐ చంద్రమోహన్, డిప్యూటీ తహసీల్దార్ రఘువీరారెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి, మాజీ ఎంపిపి బాలేశంగౌడ్, ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ ఉపేందర్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు రాచర్ల నరేష్, ఎంపిటిసిల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు కారింగుల కిరణ్‌గౌడ్, ప్రెస్‌క్లబ్ సభ్యులు సురేందర్, మధుసూదన్‌రెడ్డి, నాయిని యాదగిరి, దాసరి కృష్ణ, మునీర్, నర్సింహా, బాల్‌నర్సయ్య, పరశురాం, పరమేశ్వర్, కిరణ్, శ్రీకాంత్, బాలకృష్ణారెడ్డి, చిన్ని కృష్ణ, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మాడభూషి శ్రీధర్


మాట్లాడుతున్న నీలం మధు ముదిరాజ్

## దేవాలయాల నిర్మాణాలతో ఆధ్యాత్మిక శోభ
### కాంగ్రెస్ నాయకులు నీలం మధు ముదిరాజ్

**పటాన్‌చెరు, జూన్ 6,ప్రభాతవార్త:** దేవాలయాల నిర్మాణంతో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరుస్తుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధుముదిరాజ్ అన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపేట మండలపరిధిలోని చౌటపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపన, ఆలయ ప్రారంభ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు నిర్వాహకులు ఘనస్వాగతం పలికి సత్కరించారు. అనంతరం నీలం మధు మాట్లాడుతూ... ముదిరాజుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మతల్లి ఆలయాన్ని నిర్మించుకోవడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జి. రాజయ్య, కుమార్, రవీందర్, రమేష్, సురేందర్, రాజయ్య, మల్లేష్, మహేష్, రంజిత్, మహేష్, శ్రీనివాస్, రవి, శేఖర్, నిర్వాహకులు, పాల్గొన్నారు.

## శ్రీశైలం మల్లికార్జునస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్సీ

**గజ్వేల్, జూన్ 6 (ప్రభాతవార్త):** శ్రీశైలం మల్లికార్జునస్వామిని శుక్రవారం ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవరెడ్డి కుటుంబసభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు. వారితో పాటు గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వంటేరు గోపాల్‌రెడ్డి, ఉమారాణి తదితరులు ఉన్నారు.

## బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
### టీఆర్‌టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కటకం రమేష్

**రామాయంపేట, జూన్ 6, ప్రభాతవార్త :** బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీఆర్‌టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్ అన్నారు. రామాయంపేటలో టీఆర్‌టిఎఫ్ జిల్లా అధ్యక్షులు మింగర్తి ప్రణీత్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో కటకం రమేష్ పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు పనిచేస్తున్నందున తల్లిదండ్రులు బడీ ఈడు పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలలో గుణాత్మకమైన విద్య అందిస్తామని హామీ హిట్టు ఉపాధ్యాయులు ప్రతిజ్ఞ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య, ఉచిత పుస్తకాలు, ఉచిత భోజనం, యూనిఫాం పంపిణీ చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ప్రభాకర్, అదనపు ప్రధాన కార్యదర్శి మోహన్‌శర్మ, మండల అధ్యక్షులు నాగేందర్, ప్రధాన కార్యదర్శి నరసింహారావు, నిజాంపేట మండల అధ్యక్షులు నవీన్ రత్నాకర్ పాల్గొన్నారు



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

# ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రొటోకాల్ ఉల్లంఘన

## పట్టించుకోని అధికారులు...వేదికపై ఎమ్మెల్యేతో సమానంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు

**రామాయంపేట, జూన్ 6, ప్రభాతవార్త :** ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలకు హాజరయ్యే ఎమ్మెల్యే చుట్టూ, కాంగ్రెస్‌కార్యకర్తల హల్చల్ రోజు రోజుకు పెరిగిపోతుంది.ఎమ్మెల్యేకు ఏదైనా సమస్య చెప్పుకుందామంటే, కాంగ్రెస్ కార్యకర్తల హడావుడితో, కనీసం ఎమ్మెల్యే దగ్గరికైనా సామాన్యులు వెళ్లలేని పరిస్థితులు నెలకొన్నాయి. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద శుక్రవారం మెహర్ సాయి ఫంక్షన్ హాల్‌లో జరిగిన పట్టాల పంపిణీ కార్యక్రమం, కాంగ్రెస్ కార్యకర్తల హడావుడి,ప్రొటోకాల్ ఉల్లంఘనలతో వివాదాస్పదంగా మారింది. ఈ సంఘటన ప్రభుత్వ కార్యక్రమాలను పార్టీ కార్యక్రమంగా మార్చడం, సామాన్య ప్రజలకు, ప్రభుత్వ పాలనను దూరం చేయడమే అని విమర్శలు వినిపిస్తున్నాయి.

**స్టేజిపై కాంగ్రెస్ కార్యకర్తల హల్‌చల్....**

గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీకార్యక్రమంలో, స్టేజీపై అధికారులు, ఎన్నికైన ప్రజాప్రతినిధులు, లబ్ధిదారుల కోసం ఉద్దేశించిన స్థలాన్ని కాంగ్రెస్ కార్యకర్తలు ఆక్రమించారు. పెద్ద ఎత్తున కార్యకర్తలు స్టేజీపై కూర్చోవడం, అధికారిక ప్రొటోకాల్ అపహాస్యం అయిందనే విమర్శలు వెల్లువెత్తాయి.

ఈధోరణి కేవలం ఈ కార్యక్రమానికే పరిమితం కాదు, కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించే ఇతర ప్రభుత్వ కార్యక్రమా ల్లోనూ ఇదేతీరు కొనసాగుతోందని స్థానికులు ఆరోపి స్తున్నారు. గతంలో జరిగిన పలు కార్యక్రమాల్లోనూ కార్యకర్తలు స్టేజిని ఆక్రమించడం, సామాన్యులకు అవకాశం ఇవ్వకపోవడం సర్వసాధారణంగా మారింది.


వేదికపై ఎమ్మెల్యేతో సమానంగా కూర్చున్న, నిలబడ్డ కాంగ్రెస్ పార్టీ నాయకులు

**ఎమ్మెల్యే చుట్టూ గుమికూడుతున్న కాంగ్రెస్ కార్య కర్తలు...**

ప్రభుత్వ కార్యక్రమాలు, ఇతర కార్యక్రమాల కోసం నియోజకవర్గానికి వచ్చే ఎమ్మెల్యేకు, సామాన్య ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యేకు చెప్పుకునే అవకాశం లేకుండా పోతుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. కార్యక్రమాలకు వచ్చే ఎమ్మెల్యే చుట్టూ, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున గుమికూడడంవల్ల సామాన్యులు, ముఖ్యంగా మహిళలు, ఎమ్మెల్యేతో మాట్లాడే అవకాశం లేకుండా పోతుందని వాపోతున్నారు. "ఎమ్మెల్యే దగ్గరకు వెళ్లాలంటే పెద్ద సంఖ్యలోఉన్న కార్యకర్తలను దాటుకొని పోయే పరిస్థితి లేకుండాపోయిందని స్థానికులు అంటున్నారు. మహిళలైతే కనీసం ఎమ్మెల్యేను కలవాలనే ఆలోచన కూడా చేయలేని పరిస్థితి ఉందని స్థానిక మహిళ వాపోయారు.

**పాటోకాల్ ఉల్లంఘనలపై అధికారుల నిశ్శబ్దం..**

ప్రభుత్వ కార్యక్రమాలలో కాంగ్రెస్ కార్యకర్తల హడావుడిని నియంత్రిచడంలో అధికారులు విఫలమయ్యారని స్థానికులు ఆరోపిస్తున్నారు. 'అధికారులు మాకెందుకులే' అన్నట్లు నిశ్శబ్దంగా ఉంటున్నారని, ప్రభుత్వ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తల ఆధిపత్యాన్ని అడ్డుకోవడానికి కనీస చర్యలు కూడా తీసుకోవడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ కార్యక్రమాలు అధికారికంగా, నిష్పక్షపాతంగా నిర్వహించబడాల్సిన అవసరం ఉన్నప్పటికీ, అధికారుల నిరక్ష్యం వల్ల, పార్టీ రాజకీయాలు, ప్రభుత్వకార్యక్రమాలను ఆక్రమిస్తున్నాయని పలువు పేర్కొంటున్నారు. "అధికారులు కనీసం ప్రోటోకాల్ పాటించేలా చూడాలని కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, అధికారిక కార్యక్రమాలలో ప్రోటోకాల్ పాటించే విధంగా చర్యలు తీసుకోవా ల్సిన అవసరం ఉంది. ఎమ్మెల్యే కూడా కాంగ్రెస్ నాయకులను, కార్యకర్తలను నియంత్రించాలని


తహసీల్దార్‌ను ప్రశ్నిస్తున్న సిపిఎం నాయకులు తేలు ఇస్తారి తదితరులు

### కాంగ్రెస్ పార్టీ ఎజెంటుగా పనిచేస్తున్న
## తహసీల్దార్‌పై చర్యలు తీసుకోవాలి

**కొమురవెల్లి, జూన్ 6, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఐనాపూర్ గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో అధికారులు ఉండాల్సింది పోయి అధికార పార్టీ నాయకులను వేదికపైకి పిలిచి కాంగ్రెస్ పార్టీ సదస్సుగా మార్చిన తహసీల్దార్‌పై చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు తేలు ఇస్తారి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో రైతులకు కనీసం దరఖాస్తు ఫారాలు సైతం అందుబాటులో ఉంచలేదన్నారు. రెవెన్యూ సదస్సులను తూతూ మంత్రంగా నిర్వహించి చేతులు దులుపుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎజెంటుగా పని చేస్తున్న తహశీల్దార్‌పై విచారణ చేపట్టి వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. కొమురవెల్లి తహశీల్దార్ తన పద్దతి మార్చుకోకుంటే రైతులను ఏకం చేసి ఆందోళనలు చేస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కానుగుల రాజు, తేలు నరసింహులు, చికోటి శ్రీనివాస్, దండు రవీందర్, రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రి పనితీరు బాగుంది
### -ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని పరిశీలించిన కాయకల్ప బృందం


ఆసుపత్రిలో సూపరింటెండెంట్‌తో మాట్లాడుతున్న కాయకల్ప సభ్యులు

**గజ్వేల్, జూన్ 6 (ప్రభాతవార్త):** గజ్వేల్ పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో వైద్య సేవలు బాగున్నాయని కాయకల్ప బృందం పేర్కొంది. శుక్రవారం ఆసుపత్రిలో కాయకల్ప ఎక్స్‌టర్నల్ అసెస్మెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కాయకల్ప బృందం సభ్యులను జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ, ఆసుపత్రి ఆర్ఎంవో డాక్టర్ రాములు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. కాయకల్ప సభ్యులు ఆసుపత్రిలోని వివిధ వార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా కాయకల్ప బృందం సభ్యులు డాక్టర్ అమీర్‌సింగ్, సాకారం, రేఖలు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు సరైన వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రి నిర్వహణపట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఆసుపత్రి నిర్వహణ గురించి ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మంజుల, డాక్టర్ కళ్యాణం సుమన్, డాక్టర్ ప్రణీత, డాక్టర్ త్రివేణి, డాక్టర్ సమీక్ష, డ్యూటీ డాక్టర్ శివప్రసాద్, శ్రీనివాస్, నర్సింగ్ సూపరింటెండెంట్ సువర్ణ, స్వరూపరాణి, శ్రీనివాస్, ఇన్ఫెక్షన్ కంట్రోల్ నర్సింగ్ అధికారి మాణిక్యవీణ, మెహరాజ్, కాయకల్ప బృందం సభ్యులు పాల్గొన్నారు.

## రైతు సదస్సుల ద్వారా భూ సమస్యల పరిష్కారం

**మర్కుక్, జూన్ 6 (ప్రభాతవార్త):** భూభారతి ద్వారా భూ సమస్యలు ఉన్న రైతులకు పరిష్కారం అవుతుందని తహసీల్దార్ ప్రవీణ్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని ఎర్రవల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా భూ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రైతులు దరఖాస్తుచేసుకున్నారు. ఎర్రవల్లిలోని సర్వే నెం.325లో సుమారు 440 ఎకరాల భూమి గతంలో నిరుపేదలకు ప్రభుత్వం కేటాయించగా ధరణి రాకతో ఈ భూమి రైతుల పేరు నుండి మారిపోయిందని, వెంటనే కబ్జాలో ఉన్న రైతులకు వారి పేరున పట్టాచేసి పట్టాదారు పాసుపుస్తకాలు అందజేయాలని రెవెన్యూ సదస్సులో సంబంధిత రైతులు కోరారు.

## పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు

**గజ్వేల్ టౌన్, జూన్ 6 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ ఆవరణలో శుక్రవారం మున్సిపల్‌కమిషనర్ గోల్కొండ నర్సయ్య ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటుచేసి పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య మాట్లాడుతూ వంద రోజుల కార్యక్రమాలలో భాగంగా 5వ రోజు పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు చేయించడం జరిగిందన్నారు. ఉత్తమ పర్యావరణ పనితీరు అవార్డును తీసుకోవడంలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర ముఖ్యంగా ఉందని వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్, సానిటరీ ఇన్స్పెక్టర్, అధికారులు, మెడికల్ సిబ్బంది, కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కథల పోటీలో గెలుపొందిన విద్యార్థులకు నగదు బహుమతి

**కొండపాక, జూన్ 6, ప్రభాతవార్త :** పోటీ పరీక్షల ద్వారా విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభను వెలికి తీయవచ్చునని కొండపాక బాలికల పాఠశాల హెచ్ఎం విఠల్‌నాయక్ అన్నారు. సుగుణ సాహితి సమితి సిద్దిపేట వారు ఉగాది బాలల కథల పోటీల్లో 8వ తరగతి చదువుతున్న బుద్ది రణధీర్ పాల్గొని ఎవరు గొప్ప అనే కథను రాసి ప్రథమ బహుమతిని, 9వ తరగతి చదువుతున్న ఎల్.గౌతమి పాల్గొని ద్వితీయ బహుమతిగా నగదు ప్రోత్సహక బహుమతులు అందుకున్న సందర్భంగా శుక్రవారం విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో సుగుణ సాహితి సమితి అధ్యక్షుడు మొసర్ల మాధవరెడ్డి, కన్వీనర్ దుర్గయ్యలకు అయన కృతజ్ఞతలు తెలిపారు.

## విగ్రహ ఏర్పాటుకు ఆదర్శరెడ్డి భూమి పూజ

**రామచంద్రాపురం, జూన్ 6, ప్రభాతవార్త:** శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎంఐజీకాలనీలో శ్రీరామాలయం ప్రాంగణంలో శ్రీ అభయాంజనేయస్వామి 27 అడుగుల విగ్రహం ఏర్పాటుకు శుక్రవారం పటాన్‌చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ కో-ఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శరెడ్డి భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీశివ, నాగదేవత విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఆదర్శరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. విగ్రహ ప్రతిష్టాపనకు తన వంతుగా 1 లక్ష 11వేల రూపాయలను ఆలయకమిటి బాధ్యులకు విరాళంగా అందచేశారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు వెంకట్‌రావు, భాస్కర్‌ముదిరాజ్, కుమార్, ఆలయ కమిటి బాధ్యులు భీమ్‌రెడ్డి, సత్యనారాయణ, శ్రీనివాస్, శ్రీనివాస్, ధనుంజయ బాబు, రామప్రసాద్, నారాయణ జనార్ధన్, దాసరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే రూ. 5 లక్షల విరాళం

**రామచంద్రాపురం, జూన్ 6, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని కాకతీయనగర్ కాలనీలోని సీతారామాంజేయస్వామి ఆలయంలో శుక్రవారంశ్రీ భవానీ కోటి పార్థవ పంచముఖ లింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలు నేత్ర పర్వంగా నిర్వహించారు. పూజా కార్యక్రమాలకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆలయ అభివృద్ధికి రూ. 5 లక్షల విరాళాన్ని అందచేశారు. పూజా కార్యక్రమాలకు హాజరైన తొగుట పీఠాధిపతి శ్రీ మాధవానంద సరస్వతి మహారాజ్ ఆశీస్సులను ఎమ్మెల్యే అందుకున్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి సభ్యులు సుధాకర్‌రెడ్డి, నాయకులు వెంకట్‌రెడ్డి, పరమేష్ యాదవ్, ఐలేష్ యాదవ్, ప్రమోద్ గౌడ్, రాజు, రాజేశ్, భక్తులు పాల్గొన్నారు.

## వివాహానికి ఆర్థిక సహాయం అందజేత

**పటాన్‌చెరు, జూన్ 6, ప్రభాతవార్త:**

బొల్లారం మున్సిపాలిటీ శాఖలో ఉద్యోగిగా పని చేస్తూ అకాల మరణం చెందిన దేవయ్య కూతురు వివాహానికి బొల్లారం బిజెపి పట్టణ శాఖ అధ్యక్షుడు కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ఆర్థిక సహాయం అందించారు. మున్సిపాలిటీ పరిధిలో విధులు నిర్వహిస్తున్న దేవయ్య ఇటీవల అకస్మాత్తుగా మృతి చెందాడు. అతనికి భార్య,ఒక కొడుకు, ఇద్దరు కుమార్తెలు. అతని భార్యకు దీర్ఘ కాలిక వ్యాధి వలన కంటి చూపు లోపం కారణంగా ఇంటికే పరిమితం అయ్యింది. కాగా ఇటీవల ఒక కుమార్తెకు వివాహం నిశ్చయం అయ్యింది దీంతో ఆ కుటుంబ పరిస్థితి తెలుసుకున్న కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి వివాహానికి తన వంతుగా రూ 15 వేలు సహాయం అందించారు. ఇంటి యజమానిని కోల్పోయిన తమ కుటుంబానికి అండగా నిలిచి, వివాహానికి ఆర్థిక సహాయం అందిం



ఖమ్మంపల్లిలో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేస్తున్న సుధాకర్‌రెడ్డి

## పేదల సొంతంటి కల నెరవేర్చాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

### మార్కెట్ కమిటీ చైర్మన్ మంతూర్ సుధాకర్‌రెడ్డి

**మునిపల్లి, జూన్ 6(ప్రభాతవార్త):** పేదల సొంతింటి కల నెరవేర్చాలనే సంకల్పతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని చేపట్టిందని మార్కెట్ కమిటీ చైర్మన్ మంతూర్ సుధాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మునిపల్లి మండలం ఖమ్మంపల్లిలో లబ్దిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన లబ్దిదారులకు మొదటి విడతలో ఇళ్లు మంజూరయ్యాయన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి విడతలవారీగా ఇళ్లు మంజూరవుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రాంరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సతీష్‌కుమార్, నాయకులు సంగమేశ్వర్, గుడ్డుపటేల్, మల్లన్న, మక్సూద్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కల కాంగ్రెస్‌తోనే సాకారం

### -ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు భూమిపూజ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**చౌటకూరు, జూన్ 6, ప్రభాతవార్త:** పేద ప్రజల సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వంతో సాకారం అవుతోందని ఆత్మ కమిటీ చైర్మన్ తిమ్మారెడ్డి మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నత్తి దశరథ్ అన్నారు. చౌటకూరుతోపాటు కొర్పోల్, శివంపేట గ్రామాల్లో శుక్రవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు భూమి పూజ నిర్వహించి లబ్దిదారులకు మంజూరు పత్రాలను అందచేశారు. మండలానికి 220 ఇందిరమ్మ ఇళ్లు మంజూరైనట్లు, మొదటి విడతలో 183 ఇళ్ల నిర్మాణానికి అనుమతులు వచ్చినట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో గృహ నిర్మాణశాఖ డీఈ మల్లేశం, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, ఎంపిడిఓ శంకర్ కాంగ్రెస్ నాయకులు మహిపాల్‌రెడ్డి, కలాలి ఈశ్వర్ గౌడ్, రామాగౌడ్, మల్లికార్జున్‌గౌడ్, కిరణ్‌గౌడ్, రాజిరెడ్డి, శ్రీహరి, గోవర్ధన్, ఆగమయ్య, కౌసర్ తదితరులు పాల్గొన్నారు.

### చౌటకూరులో బడిబాట



చౌటకూరులో బడిబాటలో పాల్గొన్న ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి

**చౌటకూరు, జూన్ 6, ప్రభాతవార్త:** మండలకేంద్రంలో శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలల ఆధ్వర్యంలో బడిబాట కార్యాక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా గ్రామ పంచాయతీలో ప్రధానోపాధ్యాయులు అనురాధ, సుభాష్‌బాబు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అందుకుంటే కలిగే ప్రయోజనాలపై (ఉచిత విద్య, డిజిటల్ విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు) వివరించారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సునీత, ఉపాధ్యాయులు మోహన్‌రెడ్డి, భాస్కర్, ఎలీషా, రాజు, కవిత, విజయ, అరుణ, శ్రీధర్,ఎంపిడిఓ శంకర్, పంచాయితీ కార్యదర్శి, రెవెన్యూ అధికారులు, అంగన్‌వాడి టీచర్లు, కాంగ్రెస్ నాయకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**బొక్కస్‌గావ్‌లో బడిబాట**

**సిర్గాపూర్, జూన్ 6, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ఆధ్వర్యంలో బొక్కస్‌గావ్‌లో శుక్రవారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యను అందుకుంటే కలిగే ప్రయోజనాల(ఉచితంగా విద్య, మధ్యాహ్న భోజనం, ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు ఉచితంగా)పై వివరించారు. గ్రామాల్లోని ఆయా వీధుల గుండా ర్యాలీ నిర్వహిస్తూ తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలలే ముద్దు, ప్రైవేటు పాఠశాలలు వద్దు అని పోషకులకు వివరించారు. ఇదిలా ఉండగా అంగన్‌వాడి టీచర్లతో సమావేశం నిర్వహించి బడిఈడు చిన్నారులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా చూడాలని ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు ఎం.లక్ష్మణ్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.నర్సింలు, సిబ్బంది వరప్రకాశ్, మధుకర్‌రెడ్డి, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

**ఎద్దుమైలారంలో...**

**కంది, జూన్ 6, ప్రభాతవార్త:** విద్యార్థులకు, తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కల్గించాల్సిన అవసరం ఉందని మండల విద్యాధికారి జోగప్ప అన్నారు. శుక్రవారం ఎద్దుమైలారం గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ జోగప్ప మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా విద్య, మధ్యాహ్న భోజనం, ఏకరూప దుస్తువులు, పాఠ్యపుస్తకాలు అందిస్తున్నామని, బడిఈడు చిన్నారులను ప్రభుత్వ పాఠ శాలల్లోనే చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సిర్గాపూర్ ఎస్ఐకి సిఐగా పదోన్నతి

**సిర్గాపూర్, జూన్ 6, ప్రభాతవార్త:** సిర్గాపూర్ పోలీసు ఠాణాలో ఎస్ఐగా బాధ్యతలు నిర్వహించిన వెంకట్‌రెడ్డి సిఐగా పదోన్నతి పొందారు. మల్టీ జోన్-2 ఉన్నతాధికారులు ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. వెంకట్‌రెడ్డి గతంలో నారాయణఖేడ్, రాయికోడ్ తదితర పోలీసు ఠాణాల్లో అంకిత భావంతో విధులు నిర్వహించారు. గత ఏడాది సిర్గాపూర్ పోలీసు ఠాణకు బదిలీపై వచ్చి శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసుల, ప్రజల సహకారంతో తగు చర్యలుతీసుకున్నారు. సిఐగా పదోన్నతి రావడం ఆనందంగా ఉందని వెంకట్‌రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. వెంకట్‌రెడ్డికి పోలీసు అధికారులు, సిబ్బంది మండల ప్రజలు, నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి

**నర్సాపూర్ రూరల్, జూన్ 6,ప్రభాతవార్త:** బడీడు పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని రెడ్డిపల్లి మాజీ ఉప్ప సర్పంచ్ అశోక్‌గౌడ్ అన్నారు. శుక్రవారం రెడ్డిపల్లి గ్రామంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడి ఈడున్న పిల్లలందరూ బడిలోన్నే ఉండాలి అనే నినాదంతోని గ్రామంలో పర్యటించి ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం ఇస్తున్న మౌలిక వసతుల గురించి విద్యార్థులకు గవర్నమెంట్ నుండి అన్ని సౌకర్యాలు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. గ్రామస్తులు అందరు ఈ ప్రభుత్వ పాఠశాలలకు పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలోకి పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పిహెచ్ఎస్ రెడ్డిపల్లి ప్రధాన ఉపాధ్యాయులు,మరియు ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు, మరియు ఇతర ఉపాధ్యాయులు, పంచాయతీ సెక్రటరీ రమేష్ ,అంగన్వాడీ టీచర్ హేమలత, ఆశావర్కర్ జ్యోతి, గ్రామ,పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్రమోడీ పాలనలో దేశం అభివృద్ధి

**కొమురవెల్లి, జూన్ 6, ప్రభాతవార్త :**
భారత ప్రధాని నరేంద్రమోడీ పదకొండేళ్ల పాలనలో దేశం వడివడిగా అభివృద్ధి వైపు పరుగులు తీస్తుందని బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ ఆరుట్ల దశమంతరెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఐనాపూర్‌లో బిజెపి ఆధ్వర్యంలో ఫంక్షన్ హాల్‌లో మండల అధ్యక్షురాలు బుర్గోజు స్వరూప అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన ప్రధాని నరేంద్రమోడీ 11 ఏళ్ల సుపరిపాలన సంకల్పం సాకారం మండల కార్యశాల కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మోడీ పాలనలో 17 కోట్ల పేదలను దారిద్య రేఖకు ఎగువనకు తీసుకొచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. గ్రామీణ భారతంలోని రైతులు, మహిళలు, యువకులు కేంద్ర ప్రభుత్వ పథకాలతో సంక్షేమం పొందుతున్నారని తెలిపారు. 84 కోట్ల పేదలకు కరోనా కష్ట కాలం నుంచి ఉచితంగా రేషన్ అందిస్తున్నారని తెలిపారు. ప్రపంచ దేశాలలో భారత్‌ని విశ్వగురువుగా నిలపాలన్న మోడీ ఆశయం త్వరలో నెరవేరబోతుందన్నారు. దేశ రక్షణ విషయంలో రాజీపడే ప్రసక్తి అసలే ఉండదని ఆపరేషన్ సిందూరం ద్వారా పాకిస్తాన్‌లోని ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసి దేశ ప్రజల మన్నలను మోడీ పొందారని తెలిపారు. ప్రధాని మోడీ రైతులు పండించే అన్ని పంటలకు గిట్టుబాటు ధర అందిస్తున్నారని వివరించారు. రైతుల పక్షపాతిగా కేంద్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను పోలింగ్ బూత్ స్థాయిలో ప్రజలకు వివరించి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో జయకేతనం ఎగరవేద్దామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు దండ్యాల లక్ష్మారెడ్డి, శ్రీరాముల ప్రకాష్, స్వాములపల్లి భిక్షపతి, దండు బాలచందర్, పగలబోయిన నారాయణ, వంగ శివారెడ్డి, వెంకటరెడ్డి, నాగరాజు, కనకయ్య, కృష్ణారెడ్డి, శ్రీనివాస్, కరుణకార్, కనకయ్య, నాగరాజు,రాజు, నరేందర్‌రెడ్డి, కృష్ణ, పాండు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న దశమంతరెడ్డి



టేక్మాల్‌లో బడిబాట ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేద్దాం..

**టేక్మాల్, జూన్ 6 ప్రభాతవార్త:** ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహిస్తుంది. బడిఈడు పిల్లలనుగుర్తించి వారిని బడిబాట పట్టించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని సూచించింది. గ్రామీణ ప్రాంతాల్లో 5 ఏళ్లలోపు పిల్లలను గుర్తించి వారిని సమీప అంగన్ వాడీల్లో చేర్పించాలని ఆదేశించింది. 5వ తరగతి పూర్తి చేసిన వారిని స్కూల్ మానకుండా చూడాలని, 7,8 తరగతుల్లో వందకు వందశాతం ఎన్‌రోల్‌మెంట్ ఉండేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మన ఊరు-మన బడి, ఇంగ్లీష్ మీడియంలో విద్యాబోధనపై ప్రజల్లో అవగాహన కల్పించి పిల్లలను స్కూళ్లలో చేర్చే విధంగా ప్రోత్సహించాలని సూచించింది. ఇందులో భాగంగా శుక్రవారం టేక్మాల్, బొడ్మట్‌పల్లి గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ఈ కార్యకమంలో ఇంచార్జ్ మండల విద్యాశాధికారి సుజాత ప్రభుత్వ పాఠశాలలను బలోపేతానికి కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల టేక్మాల్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు అజీజ్ అహ్మద్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత, ఉపాధ్యాయులు కృష్ణ, అమిరోద్దీన్,సాజీద్, అజ్గర్ హుస్సేన్, అశోక్, చాంద్ పాషా, ఉపాధ్యాయులు, సిఆర్‌పి శివరాజ్, సూపర్‌వైజర్ క్రిష్ణవేణి, అంగన్ వాడీ టీచర్స్, గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులున్నారు.

## ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య : ఎంఇవో

**చిన్నశంకరంపేట, జూన్ 6,ప్రభాతవార్త:** ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని మండల విద్యాధికారి పుష్పవేణి అన్నారు. శుక్రవారం మండల పరిధి మిర్జాపల్లిలో బడిబాట కార్యక్రమంలో పాల్గొని విద్యార్థుల తల్లితండ్రులతో మాట్లాడారు. నాణ్యమైన విద్య అందించడానికి ప్రభుత్వ పాఠశాలల్లోని ఉపాధ్యాయులు కృషిచేస్తున్నారని అన్నారు. జంగరాయిలో బడిబాట కరపత్రాలను తహసీల్దార్ మన్నన్ ఆవిష్కరించారు. బడీడు పిల్లల్ని గుర్తించి పాఠశాలలో చేర్పించేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు ఆయన సూచించారు. గజగట్లపల్లిలోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గాలయ్య గ్రామస్తులచేత ప్రతిజ్ఞ చేయించారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి

### ఆర్డీవో రమాదేవి

**టేక్మాల్, జూన్ 6 ప్రభాతవార్త:** ప్రభుత్వం నిర్వహిస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగ పర్చుకోవాలని మెదక్ ఆర్డీఓ రమాదేవి అన్నారు. శుక్రవారం టేక్మాల్ మండల పరిధిలోని బొడ్మట్‌పల్లి, బర్ధీపూర్ గ్రామాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన భూ భారతి చట్టంపై ఏప్రిల్ మాసంలో అన్ని మండలాల్లో అవగాహన సదస్సులు నిర్వహించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహణకు నిర్దేశించిన షెడ్యూలు ప్రకారం ఈ నెల 20వ తేది వరకు గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలు రెవెన్యూ సదస్సులలో తమ భూ సమస్యలపై దరఖాస్తు ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా సదస్సుకు వచ్చిన ప్రజల భూములకు సంబంధించిన సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఇందులో తహశీల్దార్ తులసిరాం, డిప్యూటి తహశీల్ధార్ కిశోర్, సందీప్, శ్రీకాంత్, సిబ్బంది ఉన్నారు.

## జాతీయ స్థాయిలో రాణించిన విద్యార్థులు

**చిన్నశంకరంపేట, జూన్ 6,ప్రభాతవార్త:** మండల పరిధి మిర్జాపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థులు జాతీయ స్థాయిలో రాణించినట్లు మండల విద్యాధికారి పుష్పవేణి శుక్రవారం తెలిపారు. విద్యార్థులు రూపొందించిన విత్తన శుద్ధి యంత్ర పరికం జాతీయ స్థాయిలో నిర్వహించిన పోటీలో టాప్ 1000లో నిలిచిందని తెలిపారు. స్కూల్ ఇన్నోవేషన్ మారాథాన్ 2024-25లో భాగంగా జాతీయ స్థాయిలో ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలల విద్యార్థులు పోటీపడగా బ్లింకింగ్ స్టార్స్ టీమ్ పేరుతో విద్యార్థులు రూపొందించిన వ్యవసాయం, కోళ్ల ఫాంలో వాడే విత్తన శుద్ధి యంత్రం అందరిని ఆకట్టుకున్నట్లు వివరించారు. నెల రోజుల క్రితం విద్యార్థులు రూపొం దించిన పరికరం పనితీరును విడియో రూపంలో చిత్రికరించి జాతీయ స్థాయి పోటీలకు పంపినట్లుతెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు నివాస్ రాయుడు, ప్రశాంత్, వినయ్ కుమార్, గణితం ఉపాధ్యాయుడు రాజేష్‌లను ఆమె అభినందించారు.



స్వాగత తోరణం శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

## దేవాలయాల అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే

**అమీన్ పూర్, జూన్ 6 ప్రభాతవార్త :** నూతన దేవాలయాల నిర్మాణాలకు, అభివృద్ధికి కృషి చేస్తానని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని పటేల్ గూడ గ్రామంలో మాజీ ఎంపీపీ దేవానంద్ సొంత నిధులతో నిర్మించిన దుర్గామాత దేవాలయం స్వాగత తోరణాన్ని శుక్రవారం ఉదయం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ దైవభక్తిని పెంపొందించుకోవాలని కోరారు. దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని అన్నారు.

**వనమోత్సవంలో ఎమ్మెల్యే జిఎంఆర్...**

భవిష్యత్తులో మానవ మనుగడ కొనసాగాలంటే ప్రకృతిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎమ్మెల్యే జిఎంఆర్ ఉన్నారు.మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో పటేల్ గూడ గ్రామంలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమాల్లో అమీన్ పూర్ మాజీ ఎంపీపీ దేవానందం,మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి,వెంకట్ రెడ్డి, సత్యనారాయణ,మున్సిపల్ కమిషనర్ జ్యోతిరెడ్డి,ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, మాజీ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు భక్తి మార్గంలో పయనించాలి

### -తంపూరు మహారాజ్ సద్గురు శివనంద శివచార్య



ప్రవచనాలు చేస్తున్న తంపూర్ మహారాజ్

**నాగల్‌గిద్ద, జూన్ 6, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ భక్తి మార్గంలో పయనించాలని, నిత్యం దైవారాధన విధిగా చేసుకోవాలని తంపూరు మహారాజ్ సద్గురు శ్రీ శివనంద శివచార్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని దామరగిద్దలో శివలింగ, నంది శ్రీ లక్ష్మీ మాత విగ్రహాల ప్రతిష్ఠాపన పూజా కార్యాక్రమాలు భక్తి పర్వంతో నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల సుధాకర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు సాగర్ శెట్కార్ తదితరులు పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## విజయశాంతికి హోం శాఖ మంత్రి ఇవ్వాలి

### కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాంగోపాల్

**పటాన్‌చెరు, జూన్ 6,ప్రభాతవార్త:** కాంగ్రెస్ నాయకురాలు, ఎమ్మెల్సీ విజయశాంతికి హోంశాఖ మంత్రిగా నియమించాలని పటాన్‌చెరు మండలం రుద్రారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బి.రాంగోపాల్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం అయన విలేకరులతో మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం పైన అన్ని విధాలుగా అవగాహన ఉన్న ఫైర్ బ్రాండ్ ఎమ్మెల్సీ విజయశాంతికి హోంశాఖ మంత్రిగా కేటాయిస్తే ప్రజలకు ఎంతగానో సేవ చేస్తారని అన్నారు. హోం శాఖను కేటాయిస్తే శాఖకే వన్నే తెస్తుందన్నారు. గతంలో మెదక్ ఎంపీగా పని చేసిన అనుభవం ఉంది కనుక, హోం మంత్రిగా విజయశాంతి అన్ని విధాలుగా రానిస్తుందని అన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా పాలనతో తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. పేద ప్రజలకు అన్ని విధాలుగా అండగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు. అలాగే సీనియర్ మంత్రి దామోదర రాజనర్సింహ, పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కాట శ్రీనివాస్ గౌడ్ లు కాంగ్రెస్ శ్రేణులకు అన్ని విధాలుగా అండదండలుగా ఉంటు, వారికి తోడ్పాటును అందిస్తున్నారన్నారు. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పెద్దలు ఆలోచన చేసి విజయశాంతికి హోం శాఖ కేటాయించాలని రాంగోపాల్ విజ్ఞప్తి చేశారు.

# మెదక్ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం : ఎమ్మెల్యే

**హవేళీఘణపుర్, జూన్ 6,ప్రభాతవార్త:**
ఇందిరమ్మరాజ్యం వచ్చిన తర్వాతే మెదక్ నియోజక వర్గంలో పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యాయని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పేర్కొన్నారు. శుక్రవారం హవేలి ఘనపూర్ మండల్ ఫంక్షన్ హాల్‌ఓ ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు 450 మంజూరి పత్రాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా హవేలీఘన్‌పూర్ మండలం ముఖ్య నాయకులకు, మహిళలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత పాలకులు పదేళ్ల కాలం లో కనీసం ఒక ఇల్లు కూడా ఇవ్వలేదని ఈరోజు మన మెదక్ నియోజకవర్గ వ్యాప్తంగా ఏ మండలానికి వెళ్లి ఏ గ్రామం పోయిచూసిన గతంలో ఇందిరమ్మ రాజ్యం లో ఇచ్చిన ఇందిరమ్మ ఇల్లు దర్శనమిస్తాయన్నారు. ఎన్నికల ముందు ఎన్నికల తర్వాత ఒకలాగా చేసే పద్ధతి మా ప్రభుత్వానికి కాదని, మీ ఇంట్లో ఒక కుటుంబ సభ్యుని లాగా ప్రజా సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు చెప్పిన విధంగానే అభివృద్ధి సంక్షేమ సేవా కార్యక్రమాలు చేపట్టి మెదక్ నియోజకవర్గాన్ని బ్రహ్మాండంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వ పాలనలో ప్రభుత్వ బాలికల పాఠశాలల్లో మరుగుదొడ్లు లేని పరిస్థితి ఉండేదని అన్ని పాఠశాలల్లో ఈరోజు బాత్రూంలు నిర్మించి ఉపయోగాలు తీసుకురావడం జరిగిందన్నారు. ఏడు పాయల టెంపుల్‌కి గత ప్రభుత్వం 100 కోట్లు ఇస్తాం 200 కోట్లు ఇస్తామని మాటలతో సరిపెట్టుకున్నదని మేము గెలిచిన 14 నెలల కాలంలో ఏడుపాయల టెంపుల్ బ్రహ్మాండంగా అభివృద్ధి చేసి భక్తులకు సకల సౌకర్యాలు కల్పించి దర్శన భాగ్యం కల్పించామన్నారు. విద్యా, వైద్యం ప్రధాన అజెండాగా చేసుకునే పిల్లలకు నాణ్యమైన గుణాత్మక విద్య అందించాలని రామాయంపేట మెయిన్ రోడ్ లో 25 ఎకరాలలో 200 కోట్ల రూపాయలు వ్యయంతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మించుకునే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ పీడీ మాణిక్యం, ఎంపీడీవో, యాదగిరి ఇతర ప్రజాప్రతినిధులు ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మైనంపల్లి రోహిత్‌రావు



జహీరాబాద్‌లో సిసి కెమెరాలను ప్రారంభిస్తున్న ఎస్‌పి పరితోష్‌పంకజ్

## సిసి కెమెరాలతో నేరాల అదుపు : ఎస్‌పి

**జహీరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** సిసి కెమెరాల ఏర్పాటుతో నేరాలు అదుపులో ఉండటం తధ్యమని సంగారెడ్డి జిల్లా ఎస్‌పి పరితోష్ పంకజ్ అన్నారు. శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన 93 సీసీ కెమెరాలను పోలీసుఠాణా నుంచి స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ కెమెరాలు ఉంటే నేరం చేసేందుకు నేరస్తులు జంకుతారన్నారు. పట్టణాల్లోని కాలనీల్లో కాలనీ వాసులు సీసీ కెమెరాలను ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య పెరిగి పోయిందని, త్వరలో ట్రాఫిక్ పోలసు ఠాణాను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామన్నారు. సమావేశంలో డిఎస్‌పి బి సైదా నాయక్, పట్టణ సిఐ శివలింగం, రూరల్ సిఐ జక్కుల హనుమంతు,పట్టణ ఎస్సై కాకీనాథ్, ఆయా పోలీసుఠాణాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 9న వినియోగదారులకు అవగాహన సదస్సు

**సంగారెడ్డి టౌన్, జూన్ 6, ప్రభాతవార్త:** ఈ నెల 9వ తేదీన సంగారెడ్డి పట్టణంలో కోర్టుకు ఎదురుగాగల(ఎఫ్‌ఆర్‌ఎస్ రోడ్డులో) బిఎస్ఎన్ఎల్ టెలిఫోన్ ఎక్సేంజ్‌లో వినియోగదారులకు అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు బిఎస్ఎన్ఎల్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సైబర్ నేరాలపై, డిజిటల్ మోసాలపై, ఫ్రాడ్ కాల్స్ పై, బిఎస్ఎన్ఎల్ అందిస్తున్న సేవలపై వినియోగదారులకు అవగాహన నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. బిఎస్ఎన్ఎల్ వినియోగదారు అవగాహన సదస్సులో పాల్గొనాలని అసిస్టెంట్ మేనేజర్ సూచించారు.

## 9న ఇంటర్‌లో ప్రవేశానికి కౌన్సిలింగ్

**కంగ్టి, జూన్ 6, ప్రభాతవార్త:** ఈ నెల 9న మండల కేంద్రంలోని టిజిటిడబ్లుఆర్‌జెసి (బాలురు) కళాశాలలో ఇంర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డి.విజయ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2024-25 విద్యాసంవత్సంలో 10వ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులు ఇంటర్ మొదటి సంవత్సంలో ప్రవేశానికి అర్హులన్నారు. రంగారెడ్డి, హైద్రాబాద్, సంగారెడ్డి రీజియన్ గిరిజన్ గురుకుల కళాశాలలో ప్రవేశాలు పొందవచ్చన్నారు. కౌన్సిలింగ్‌కు హాజరయ్యే విద్యార్థులు బదిలీ దృవీకరణ పత్రము (టిసి), 10వ తరగతిలో పొందిన మార్కుల మెమో, స్టడీ, కండక్ట్ సర్టిఫికెట్లు, కుల, ఆదాయ దృవీకరణ పత్రాలు (గ్రామీణ ప్రాంతం వారికి 1లక్ష 50వేల రూపాయల వరకు ఆదాయం), పట్టణ ప్రాంతం వారు 2లక్షల వరకు ఆదాయం ఉండాల్సి ఉంటుందన్నారు. ఆధార్ కార్డు జిరాక్సు, స్పోర్ట్స్, అర్ఫాన్, పిహెచ్‌సి దృవీకరణ పత్రాలతో పాటు 3 కలర్ ఫోటోలు, రెండు జతల జిరాక్సు పత్రాలతో కౌన్సిలింగ్‌కు హాజరు కావాలని ప్రిన్సిపాల్ డి విజయ్ విద్యార్థులకు సూచించారు.

**13న సిర్గాపూర్‌లోని బాలికల కళాశాలలో...**

**సిర్గాపూర్, జూన్ 6, ప్రభాతవార్త:** ఈ నెల 13న మండల కేంద్రంలోని టిజిటిడబ్లుయుఆర్‌జెసి(బాలికలు)లో 2024-25 విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో ఉత్తీర్ణులైన బాలికలకు ఇంటర్మీడియట్‌లో ప్రవేశానికి కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కళాశాలలో ఎంపిసి బైపిసి (కేవలం పిహెచ్‌సి, ఓసి,స్పోర్ట్స్,ఆర్ఫాన్ మాత్రమే) గ్రూపులలో ప్రవేశానికి కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులు బదిలీ దృవీకరణ పత్రం(టిసి), పదవ తరగతిలో సాధించిన మార్కుల మెమో, బోనాఫాయిడ్, ఆదాయ, కుల దృవీకరణ పత్రాలు, ఆధార్ కార్డు జిరాక్సు, ఆర్ఫాన్, పిహెచ్‌సి, స్పోర్ట్స్ దృవీకరణ పత్రలు, ఫోటోలు తీసుకుని విద్యార్థులు కౌన్సిలింగ్‌కు హాజరు కావాలన్నారు. ఎంపిసిలో ఎస్‌టిలకు 26, పిహెచ్‌సిలకు 1, ఎసిలకు 1, బైపిసిలో స్పోర్ట్స్‌లకు 1, పిహెచ్‌సిలకు 1, ఆర్ఫాన్‌లకు 1, ఓసిలకు 1 సీటు అందుబాటులో ఉన్నాయన్నారు.

## భూ భారతిని సద్వినియోగం చేసుకోండి : తహసీల్దార్

**మనూర్, జూన్ 6, ప్రభాతవార్త:** భూ భారతిని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ అనిత అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని దుదిగొండ గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో తహసీల్దార్ అనిత పాల్గొని రైతుల నుంచి ధరఖాస్తులు స్వీకరించి రైతులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ ఖాజా మైనొద్దిన్, గోపాల్, జైపాల్,విఠల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 12 వరకు రెవెన్యూ సదస్సులు

### అమీన్ పూర్ తహసీల్దార్ వెంకటేష్

**అమీన్‌పూర్, జూన్ 6 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంతో తరిత్వగతిన భూ సమస్యలు పరిష్కారం అవుతాయని అమీన్ పూర్ తాసిల్దార్ వెంకటేష్ తెలిపారు.అమీన్ పూర్ మండలంలోని పటేల్ గూడా లో వార్డు కార్యాలయం ఆవరణ లో శుక్రవారం రోజు తాసిల్దార్ ఆధ్వర్యంలో అధికారులు రెవెన్యూ సదస్సు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా రైతులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలవకుండా సదుపాయాలు కల్పించారు. రెవెన్యూ సదస్సులో రైతులు,ప్రజలు హాజరై తమ భూ సమస్యలపై తాసిల్దార్ కు దరఖాస్తులు అందజేశారు.ఈ సందర్భంగా తాసిల్దార్ వెంకటేష్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో రైతులు, ప్రజలు పాల్గొని ఎలాంటి భూ సమస్యలను ఉన్న భూభారతి చట్టం ద్వారా పరిష్కరించుకోవాలని కోరారు.మండల పరిధిలో ఈనెల 12 తేదీ వరకు రెవెన్యూ సదస్సులు కొనసాగుతాయని రైతులు,ప్రజలు పాల్గొని తమ భూముల సమస్యపై దరఖాస్తులు అందజేసి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమకు సంబంధించిన భూ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ హరిచంద్ర ప్రసాద్,ఆర్.ఐలు రఘునాథరెడ్డి,శ్రీమన్,రెవెన్యూ సిబ్బంది, స్థానిక రైతులు,ప్రజలు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**గుమ్మడిదల జూన్ 6(ప్రభాతవార్త) :** గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని గుమ్మడిదల కేంద్రంలో శుక్రవారం రోజున శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి ఉత్సవాలను ఈ నెల 23న నిర్వహిస్తున్న సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, రచ్చ బండ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ పర్యావరణంలో భాగంగా నరేంద్ర మోడీ పేరున ఐదు మొక్కలను బీజేపీ గుమ్మడిదల మండలం అధ్యకులు కావలి ఐలేష్ ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక మున్సిపల్, గ్రామస్థాయి ఎలక్షన్లలో ప్రతి ఒక్క నాయకుడు కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మండల ప్రధాన కార్యదర్శి తుజల్పూర్ రాజు,మాజీ ప్రధాన కార్యదర్శి మండల సీనియర్ నాయకులు బుచ్చగారి రామ్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు మండల పదాధికారి కానుకుంట ముత్యాల గౌడ్,రామ్ రెడ్డి బాయ్ గ్రామ భూత్ అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## గురుసింగ్ తండాలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్

**నాగల్‌గిద్ద, జూన్ 6, ప్రభాతవార్త:** మండలపరిధిలోని గురుసింగ్ తండాలో శుక్రవారం వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యానవనశాఖ అధికారి మౌనికరెడ్డి మాట్లాడుతూ అయిల్ ఫామ్ సాగుతో కలిగే ప్రయోజనాలపై వివరించారు. అయిల్ ఫాం మొక్కలపై 90 శాతం రాయితీతో పాటు పంట నిర్వహణ ఖర్చులతో ఎరువులు అంతర్ పంటల నిర్వాహణకు ఎకరానికి 4200 రూపాయల రాయితీని 4 సంవత్సరాల వరకు ప్రభుత్వం అందిస్తుందన్నారు. కార్యక్రమంలో అధికారులు, ఏఈఓ, రైతులు పాల్గొన్నారు.



ఆయిల్ ఫాం సాగుపై అవగాహన కల్పిస్తున్న ఉద్యానవన శాఖ అధికారి